## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:304 | శుక్రవారం జూన్ 05, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

## పర్యావరణ పరిరక్షణకు సైకిల్ వినియోగం

### ప్రజలకు చంద్రబాబు విజ్ఞప్తి



కాలుష్యం రహిత, ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ సైకిల్స్ ఆచరణలో పెట్టాలి.
మన భవిష్యత్తు కోసం, మన పిల్లల కోసం ఈ రోజు నుంచే సైకిల్ వాడుదాం.

నారా చంద్రబాబు నాయుడు
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

మిగతాది 2లో

**కాలుష్య నియంత్రణ**
సైకిల్ వాడడం ద్వారా కాలుష్యాన్ని తగ్గిద్దాం.

**ఆరోగ్య ప్రయోజనం**
సైక్లింగ్ వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది.

**ఆర్థిక ప్రయోజనం**
ఇంధన ఖర్చులు తగ్గి, డబ్బు ఆదా అవుతుంది.

**పర్యావరణ పరిరక్షణ**
భూమిని కాపాడే బాధ్యతను మనందరం పంచుకుందాం.

**సైకిల్ వాడుదాం -- ఆరోగ్యంగా ఉండుదాం -- ప్రకృతిని కాపాడుదాం**

## రూ.2 లక్షల విలువైన పరుపులు పర్చి..



దిల్లీలోని ఓ హోటల్‌లో జరిగిన అగ్నిప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనలో విదేశీయులు సహా 21 మంది మృతి చెందారు. ఆ సమయంలో సమీపంలోనే ఉన్న పరుపుల దుకాణం యజమాని రియాజుద్దీన్ మన్సూరి, అతని కుమారుడు అర్మాన్ సకాలంలో స్పందించకపోయి ఉంటే పరిస్థితి మరింత దిగజారేదే! క్లిష్ట సమయంలో వారు మానవత్వం చాటుకున్నారు. తమ దుకాణంలోని రూ.2 లక్షలకుపైగా విలువైన కొత్త పరుపులను, దుప్పట్లను.. ఘటనాస్థలం వద్ద నేలపై పర్చారు. అక్కడున్నవారూ తలో చేయి వేశారు. దీంతో భవనంలో చిక్కుకున్న అనేక మంది సురక్షితంగా బయటకు దూకగలిగారు."ప్రమాదం గురించి తెలిసిన వెంటనే.. ఘటనాస్థలానికి చేరుకున్నాను. అప్పటికే కింది అంతస్తు మొత్తం మంటల్లో చిక్కుకుంది. పైఅంతస్తుల్లో చిక్కుకున్నవారు.. తాము కిందకు దూకాలా? అని అరుస్తూ ఉన్నారు. దీంతో వెంటనే దుకాణం నుంచి 20-22 పరుపులు, దుప్పట్లు తీసుకొచ్చి భవనం బయట నేలపై పర్చాం" అని 'పీటీఐ'కి అర్మాన్ తెలిపారు.

## పలు కీలక నిర్ణయాలకు ఏపీ మంత్రివర్గం ఆమోదం



మిగతాది 2లో

## పవన్‌ను అభినందించిన సీఎం చంద్రబాబు



అమరావతి: పంచాయతీరాజ్ శాఖకు వివిధ విభాగాల్లో వచ్చిన కేంద్ర అవార్డులను ఏపీ మంత్రి వర్గ సమావేశంలో అధికారులు ప్రదర్శించారు. పంచాయతీరాజ్ శాఖకు అవార్డులు రావడంపై ఆ శాఖ అధికారులను, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ను సీఎం చంద్రబాబు అభినందించారు. అన్ని శాఖలు అత్యుత్తమ పనితీరు కనబరిచేందుకు ఈ అవార్డులను స్ఫూర్తిగా తీసుకోవాలని చంద్రబాబు సూచించారు.

## దేశానికి యువతే ప్రాణం

### యువతను తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటా

- యువతే తన రాజకీయ ప్రయాణానికి ప్రధాన బలం అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.
- జనసేన కార్యకర్తలు ఇప్పుడు సంస్థాగత బాధ్యతలు చేపట్టగల అనుభవం, పరిణితి సంపాదించారని అన్నారు.
- జెన్‌జెడ్ తరం వంశపారంపర్య/కుల రాజకీయాల కంటే జవాబుదారీతనం గల, బలమైన భారత్‌ను నిర్మించే నాయకత్వాన్ని కోరుకుంటోందని చెప్పారు.



తన రాజకీయ ప్రయాణంలో యువత పాత్రను ప్రత్యేకంగా స్మరించుకుంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్.. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. 2008లో ప్రజారాజ్యం పార్టీ(పీఆర్‌పీ) యువజన విభాగం 'యువరాజ్యం' కోసం పటిష్ఠమైన యువజన విభాగం నిర్మించాలని ప్రణాళిక చేశానని తెలిపారు. జనసేన పార్టీని స్థాపించి 12 ఏళ్లలో ఎన్నో కష్టాలు, పోరాటాలను అధిగమించిన తర్వాత.. పార్టీ కార్యకర్తలు ఇప్పుడు అనుభవం, పరిణితితో నిండి, సంస్థాగత బాధ్యతలు చేపట్టడానికి, రాజకీయాలు నిర్వహించడానికి, ప్రజా సమస్యలు పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ యువరాజ్యం యువజన విభాగానికి పవన్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

మిగతాది 2లో

## మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు

### నేటి నుంచే అమల్లోకి పెంచిన రేట్లు

**రూ.1200 నుంచి రూ.1400 కోట్ల మేర ఆదాయం**
**సబ్ రిజిస్ట్రార్ల అధికారాలకు కత్తెర**
**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు శుక్రవారం నుంచి పెరుగుతాయని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. భూముల ధరలు ఏరియాను బట్టి 50 నుంచి100 శాతం పెరుగుతాయని తెలిపారు. ప్రైమ్ ఏరియాలో 100 శాతం పెరుగుతాయన్నారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విలేకర్లతో మాట్లాడారు. భూముల వ్యాల్యూ పెరగటంతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1200 నుంచి రూ.1400 కోట్ల మేర ఆదాయం వస్తుందని చెప్పారు. హయ్యర్ సైడ్ ఏరియాలు శేరిలింగంపల్లి, రాజేందర్ నగర్, ఖాజాగూడ తదితర ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగవన్నారు. ఆయా ప్రాంతాల్లో ఛార్జీలు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని తెలిపారు. ఇక నుంచి సబ్ రిజిస్ట్రార్లకు ఫుల్ పవర్స్ కట్ చేశామని.. వారికి మినిమమ్ పవర్స్ మాత్రమే ఉంటాయని మంత్రి పొంగులేటి వివరించారు. భూ సేకరణ సమయంలో ప్రభుత్వానికి కొంత నష్టం జరిగిందన్నారు. కానీ రైతులకు మాత్రం లాభం జరుగుతుందన్నారు. ఇన్నర్ సైడ్ ఎకరం కనీసం రూ.15 లక్షలు ఉందని చెప్పారు.

పేజి 2లో ▶

## తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తాం

**ఉద్యమకారుల సంఘాలను కలిసి వివరాలు సేకరిస్తాం**
**అఖిలపక్ష భేటీలో కమిటీ చైర్మన్ కేశవరావు**



తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ప్రత్యక్షంగా.. పరోక్షంగా పాల్గొన్న ఉద్యమకారులందరికి న్యాయం చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని కె. కేశవరావు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం కె. కేశవరావు అధ్యక్షతన ఏర్పాటైన కమిటీతో గురువారం హైదరాబాద్ సచివాలయంలో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం కేకే మాట్లాడుతూ.. విద్యార్థులు, ఉద్యమకారుల సంఘాలను మళ్లీ కలుస్తామని అన్నారు. అందుకోసం ఉద్యమకారులందరినీ పిలిచి మాట్లాడతామని పేర్కొన్నారు. ఉద్యమకారులకు న్యాయం చేయాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు.

పేజి 2లో ▶

## అవయవ మార్పిడి చట్టానికి ఆమోదం

- వివిధ రాష్ట్రాల్లో ఉన్నట్లుగానే అమలు
- బీచ్ షాక్స్ పాలసీకు కేబినెట్ ఆమోదం
- భీమిలీ తదితర బీచ్‌లలో పైలట్ ప్రాజెక్టుగా అమలు
- క్వాంటమ్ వ్యాలీ భూములకు స్టాంపు డ్యూటీ మినహాయింపు
- ఏవియేషన్ పాలసీ-2026కు కేబినెట్ ఆమోదం
- కృష్ణా నది తీరంలో 'అమరావతి ఐ' ప్రాజెక్టు
- ఉద్యోగుల పదవీ విరమణ వయసును 62 ఏళ్లకు పెంపు
- ఎపి కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి



మిగతాది 2లో

## హైదరాబాద్‌లో బైక్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు.. బీటెక్ విద్యార్థి మృతి




హైదరాబాద్: బైక్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో బీటెక్ విద్యార్థి మృతిచెందాడు. సికింద్రాబాద్‌లోని జలమండలి కార్యాలయం వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. మృతుడిని గురునానక్ కళాశాలకు చెందిన విశాల్ మదన్‌గా గుర్తించారు. బైక్‌పై జూబ్లీ బస్‌స్టేషన్ నుంచి ఉప్పల్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.



2లో

## చార్మినార్ వద్ద ఇరానీ చాయ్ తాగిన కేటీఆర్

'ఇరానీ చాయ్, ఉస్మానియా బిస్కెట్ - కాంబినేషన్ సూపర్?'

# ఫీజు రియంబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలి

**జీవో నెంబర్ 7 రద్దు చేయాలని డిప్యూటీ తహసీల్దార్ కు వినతి**

**బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుగు కుమార్ డిమాండ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రంలో జూన్ 4




మహబూబాబాద్ జిల్లా

నేడు రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని ఫీజు రియంబర్స్మెంట్కు కోత విధించే జీవో నెంబర్ 7 ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ నేడు బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందించడం జరిగింది ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుగు కుమార్ మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు గత ప్రభుత్వం వేలకోట్ల రూపాయలు నిధులు విడుదల చేయక విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని అన్నారు ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో ముందుకెళ్తూ రియంబర్స్మెంట్ డబ్బులు విడుదల చేస్తలేదు అన్నారు విడుదల చేయకపోగా కొత్తగా జీవో నెంబర్ 7 నువ్వు తీసుకువచ్చి ఫీజు రియంబర్స్మెంట్ కు తూట్లు పొడిచే విధంగా కొర్రీలు పెట్టే విధంగా జీవో ఉన్నదన్నారు వెంటనే జీవో నెంబర్ 7ను రద్దుచేసి ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలన్నారు ముఖ్యంగా ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల జాప్యం అవడంతో చాలా కళాశాలలో మూతపడుతున్నాయని పేద విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారన్నారు కాంగ్రెస్ తీసుకువచ్చిన ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే తూట్లు పడుతుందన్నారు వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేసి విద్యార్థుల జీవితాలను కాపాడాలన్నారు రాష్ట్రంలో వేలకోట్ల రూపాయలు పెండింగ్లో ఉండడంతో కొన్ని కళాశాలలు విద్యార్థులను గెంటేస్తున్నాయన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా రేవంత్ రెడ్డి గత వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో తీసుకువచ్చిన ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని యధావిధిగా కొనసాగిస్తూ ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని లేకపోతే బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తోట రమేష్ మెతుకు కుమార్ మంద రవి తాటిపాముల అనిల్ పరమేశ్వర్ పాల్గొన్నారు

## జనగణనను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**జనగణన కార్యక్రమాన్ని అధికారులు, సిబ్బంది సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.**





మెదక్ జిల్లా, ప్రతినిధి, జూన్ 04
( జన సముద్రం న్యూస్):-

గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జనగణన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..

జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు, సంక్షేమ పథకాల అమలుకు అత్యంత కీలకమైన ప్రక్రియ అని తెలిపారు. ప్రతి ఇంటిని సందర్శించి, ప్రజల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జనగణన నిర్వహించాలన్నారు.

జనగణన సిబ్బందికి అవసరమైన శిక్షణ, సామగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు కూడా జనగణన సిబ్బందికి సహకరించి సరైన సమాచారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.

జనగణన విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, జనగణన సిబ్బంది పాల్గొన్నారు.

## సూడాన్ ప్రయాణికుడికి ఎబోలా లక్షణాలు

**తోనమే గాంధీ ఆస్పత్రికి తరలింపు**

శంషాబాద్ ఎయిర్పోర్టుకు వచ్చిన ఓ ప్రయాణికుడి ఎబోలా వైరస్ హిస్టరీ ఉన్నట్టు గుర్తించారు. గురువారం సూడాన్ నుంచి నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న మహ్మద్ అనే ప్రయాణికుడికి.. ఎయిర్పోర్టులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్క్రీనింగ్ కేంద్రంలో పరీక్షలు నిర్వహించారు. ఎబోలో వైరస్ హిస్టరీ ఉన్నట్టు గుర్తించిన వైద్య సిబ్బంది వెంటనే అప్రమత్తయ్యారు. వెంటనే అతన్ని గాంధీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఐసోలేషన్ సెంటర్కు తరలించారు. శాంపిల్స్ సేకరించి సీసీఎంబీకి పంపించినట్టు గాంధీ ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

# అవయవ మార్పిడి చట్టానికి ఆమోదం

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్న ఈ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. ఆ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. ట్రాన్స్ప్లాంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గాన్స్ అండ్ టిష్యూస్ చట్టం అమలుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. 2011 కేంద్ర చట్టాన్ని ఆంధ్రప్రదేశ్లో అమలు చేసేందుకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. అవయవ మార్పిడి ప్రక్రియలో పారదర్శకత, వైద్య సదుపాయాల మెరుగుదల లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో ఇప్పటికే అమలులో ఉన్న విధానాన్ని అమలు చేయనున్నట్లు మంత్రి చెప్పారు. సుప్రీం కోర్టు సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. బీచ్ షాక్స్ పాలసీకు కేబినెట్ ఆమోదం తెలిపింది. భీమిలి, విశాఖపట్నం, శ్రీకాకుళం, చీరాల బీచ్లలో పైలట్ ప్రాజెక్టుగా ఈ పాలసీ అమలు చేయనున్నారు. గోవా, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల అనుభవాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో అమలు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మాత్రమే బీచ్ షాక్స్లు తెరిచి ఉంచడానికి అనుమతి ఇవ్వనున్నారు. పరిమిత రకాల మద్యం విక్రయాలకు మాత్రమే అనుమతి ఉండనుంది. పైలట్ ప్రాజెక్టు విజయవంతమైతే తదుపరి విస్తరించే అవకాశం ఉంది. రాజధాని అమరావతి అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, ఏవియేషన్, ఉపాధి, మత్స్యరంగం, పోలవరం, పారిశ్రామిక పార్కులు, పోర్టులు, పర్యాటకం వంటి వివిధ రంగాల్లోని ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతి క్వాంటమ్ వ్యాలీకి కేటాయించిన భూమి రిజిస్ట్రేషన్పై స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపును ఆమోదించింది. రాష్ట్రంలో రిజర్వాయర్ల కేజ్ కల్చర్ పాలసీ-2025 ముసాయిదాకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. మద్దువలస, యేలేరు రిజర్వాయర్లలో ఫిషిన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్కు కేజ్ కల్చర్ యూనిట్ల ఏర్పాటుకు అనుమతి ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ ఏవియేషన్ పాలసీ-2026కు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే అగ్రిగోల్డ్ తదితర డిపాజిటర్ల కేసుల పరిష్కారం కోసం 21 పోస్టుల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. చిత్తూరు జిల్లాలో వ్యవసాయ శాఖ భూమిపై సోలార్ విద్యుత్ ఎ÷-లాంట్ ఏర్పాటుకు 30 ఏళ్ల లీజు ఇవ్వడానికి అనుమతి ఇస్తూ కేబినెట్ నిర్ణయిం తీసుకుంది. ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్కు రూ.300 కోట్ల రుణం పొందేందుకు ప్రభుత్వ హామీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. కృష్ణా నది తీరంలో 'అమరావతి ఐ' ప్రాజెక్టు టెండర్లకు కేబినెట్ అనుమతి ఇచ్చింది. రాజధాని అమరావతిలో పలు నిర్మాణాలు, మౌలిక సదుపాయాల కల్పనకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. పోలవరం సహా వివిధ ప్రాజెక్టుల పనులకు పరిపాలనా అనుమతులు ఇచ్చింది. ప్రభుత్వ రంగ సంస్థలు, సొసైటీలు, కార్పొరేషన్లు, గురుకులాల్లో పని చేస్తున్న ఉద్యోగుల పదవీ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచాలనే ప్రతిపాదనపై కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సీపీఎస్ అమల్లోకి రాకముందు ఇచ్చిన నోటిఫికేషన్లలో ఎంపికై.. వివిధ కారణాలతో సీపీఎస్ అమలు తర్వాత ఉద్యోగాల్లో చేరిన వారికి పాత పించను వ్యవస్థ అమలు చేయాలనే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. నెగోషియేటెడ్ సెటిల్మెంట్ పాలసీలో సవరణలకు కేబినెట్ ఆమోదించింది. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అజీవికా మిషన్ ను జులై 1 నుంచి గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేసే ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది.

# మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరలు

మొదటిపేజీ తరువాయి

లోయర్ సైడ్ ఏమైనా పొరపాటు జరిగితే మార్పులు చేర్పులు ఉంటాయని చెప్పారు. హయ్యర్ సైడ్ మాత్రం మార్పులు ఉండవన్నారు. సమస్యలు ఉంటే.. హెల్ప్ డెస్క్ ఫోన్ నెంబర్ ఏర్పాటు చేస్తామని పబ్లిక్కు ఆయన సూచించారు. త్వరలో తహసీల్దార్ల బదిలీలు ఉంటాయని చెప్పారు. ఫ్యూచర్ సిటీని రద్దు చేసి అవకాశమే లేదని స్పష్టం చేశారు. రెవెన్యూ విషయంలో.. తెలంగాణను మిగతా రాష్ట్రాలు మోడల్గా తీసుకుంటున్నాయని గుర్తు చేశారు. ఏడాదిన్నరలో 90 శాతం గ్రామాల సర్వే పూర్తవుతుందని ధీమా వ్యక్తం చేశారు. రెవెన్యూలో అవినీతి లేకుండా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఆ క్రమంలోనే అవినీతి నిరోధక శాఖ ట్రాప్లు అధికంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు.

÷ాను వచ్చాక ఏసీబీ ట్రాప్ ఆయిన్న ÷ల్స్ అన్ని క్లియర్ చేశానని తెలిపారు. గత ప్రభుత్వంలో మూడేళు రెవెన్యూ ఫైల్స్ పెండింగ్లో ఉన్నాయని గుర్తు చేశారు. కానీ తాను వచ్చిన మూడు నెలల్లోనే 3,500 రెవెన్యూ ఫైల్స్ క్లియర్ చేశానని వివరించారు. అసెంబ్లీలో పెండింగ్లో ఉన్న 10 ఏళ్ల ఫైల్స్ ఆరు నెలల్లోనే క్లియర్ చేసినట్లు చెప్పారు. తనకు ఏ శాఖ కేటాయించినా.. కళ్లు మూసుకొని పని చేస్తానని పేర్కొన్నారు.

÷-రజలకు, ప్రభుత్వానికి మంచి జరిగే ఏ పని చేయడానికైనా తాను భయపడనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుండబద్దలు కొట్టారు. ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇండ్లకు రూ. 7 వేల కోట్లు చెలించామని చెప్పారు. రాష్ట్రంలో పాడి ప్రోక్యూర్మెంట్ 90 శాతం పూర్తయిందన్నారు. అసైన్డ్ భూములకు పాలసీ తీసుక వస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అసైన్డ్ భూములకు రిజిస్ట్రేషన్లు జరిగినవని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం వాటిని నిషేధిత జాబితా లో చేర్చిందని మంత్రి పొంగులేటి వివరించారు.

# తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తాం

మొదటిపేజీ తరువాయి

ఉద్యమకారుల సంక్షేమం కోసం కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని వివరించారు. ఈ అఖిల పక్షం సమావేశంలో అన్ని పార్టీల నేతలు పాల్గొన్నారని చెప్పారు. విద్యార్థులతో, ఉద్యమకారుల సంఘాలతో అనుబంధం ఉన్న వారిని మళ్లీ కలుస్తామని కె.కేశవరావు తెలిపారు. ఉద్యమకారులందరిని పిలిచి మాట్లాడుతామన్నారు. తెలంగాణ తొలి దశతోపాటు మలి దశ ఉద్యమకారులందరికీ న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని పేర్కొన్నారు. ఉద్యమకారులకు న్యాయం చేసేందుకు రాజకీయాలకు అతీతంగా సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలంగాణ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఉద్యమకారులందరితోనూ మాట్లాడతామన్నారు. నష్టపోయిన అందరికీ న్యాయం చేస్తామని చెప్పారు. ఈ ప్రజా పాలన ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడానికి ఏర్పాటు చేసిన కమిటీ.. అఖిలపక్ష పార్టీల నుంచి ఇద్దరి చొప్పున పిలిచామని పేర్కొన్నారు. పార్టీలు మాత్రమే కాకుండా ఉద్యోగ, విద్యార్థి, జర్నలిస్ట్, న్యాయవాదులు అందరినీ పిలిచి మాట్లాడతామని వివరించారు. కవులు, కళాకారులు తెలంగాణ సాధన కోసం పని చేసిన అందరిని గుర్తిస్తామన్నారు. ఈ ప్రక్రియ అమరవీరుల ద్వీపంలో ప్రారంభమవుతుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు గౌరవం ఇవ్వాలని, వారిని గుర్తించాలని, అలాగే అందరి నుంచి సూచనలు స్వీకరించాలని నిర్ణయించామన్నారు. రాజకీయాలకు అతీతంగా సలహాలు, సూచనలు స్వీకరిస్తామని.. ఆన్లైన్, ఆఫ్లైన్లో విజ్ఞప్తులు స్వీకరిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు.

ఉద్యమ సమయంలో తన జీవితంలో యవ్వనం పోయిందని.. మమ్మల్ని ఆదుకోవాలని ఉద్యమకారులు కోరుతున్నారని ఎమ్మెల్సీ కోదండరాం తెలిపారు. అందుకోసం ఉద్యమకారుల జేఏసీలు ఉన్నాయని.. వారిందరినీ కలుస్తామన్నారు. అలాగే అన్ని యూనివర్సిటీల జేఏసీలు ఉన్నాయని.. వారితో కూడా సమావేశమవుతామని ఎమ్మెల్సీ కోదండరాం స్పష్టం చేశారు. ప్రజా సంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి జేఏసీ, యూనివర్సిటీ జేఏసీలను సంప్రదిస్తామని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ వెల్లడించారు. అందరి సలహాలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన అని చెప్పారు. స్టేక్ హోల్డర్స్ను పిలిచి మాట్లాడతామన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకొని ఉద్యమకారులను గుర్తిస్తామని పేర్కొన్నారు.

# విధ్వంస పాలన విముక్తికి రెండేళ్లు

**మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

విధ్వంస పాలన నుంచి ఏపీ ప్రజలకు విముక్తి లభించి రెండేళ్లు పూర్తి అయ్యిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఐదేళ్ల రాక్షస పాలనతో రాష్ట్ర ప్రజలను జగన్ వెన్నుపోటు పొడిచారని వ్యాఖ్యానించారు. 2024లో చరిత్రాత్మక తీర్పు ఇచ్చిన ఏపీ ప్రజలు.. 2029లోనూ అదే తీర్పు ఇస్తారని ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో మళ్లీ ప్రజాస్వామ్య వెలుగులు కనిపిస్తున్నాయన్నారు. గత ప్రభుత్వ విధ్వంసాన్ని సరిదిద్దుతూ సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని మంత్రి తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం శరవేగంగా ముందుకు సాగుతోందని వెల్లడించారు. రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకురావడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన అందిస్తోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు సైకిల్ వినియోగం

మొదటిపేజీ తరువాయి

జూన్ 5వ తేదీ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు సైకిల్ వినియోగించాలని సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం విశాఖపట్నంలో జరిగే ఒక కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు. ఆ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు సైకిల్పై వెళ్లనున్నారు. పర్యావరణ హితమైన సైకిల్ వాడకాన్ని ప్రోత్సహించేందుకు సీఎం చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రజలు, పార్టీ నేతలతోపాటు ప్రభుత్వంలో పని చేసే వారంతా శుక్రవారం సైకిల్పై ప్రయాణించి పర్యావరణ పరిరక్షణకు సంకల్పం తీసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.జూన్ 5వ తేదీ పర్యావరణ దినోత్సవం. ఈ సందర్భంగా గురువారం ఆయన తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. ఆయన ఏమన్నారంటే.. 'రేపు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అందరం కలిసి ఒక సంకల్పం చేద్దాం. భూమి మన ఇల్లు? ప్రకృతి మన జీవనాధారం. పర్యావరణాన్ని రక్షించుకోవడం మన బాధ్యత. సహజ వనరులను కాపాడుకుంటూ, గాలి, నీరు, నేలను కలుషితం కాకుండా అందరూ కృషి చేద్దాం. పచ్చదనం పెంపు, ఇంధన వనరులు పొదుపుగా వినియోగించడం అవసరం. అందులో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న సైకిళ్లు, ఈ -సైకిళ్లపై ప్రయాణిద్దాం. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటుదాం. రేపటి నా విశాఖ పర్యటనలో నేను సైకిల్పై ప్రయాణించి పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తాను. అంతా సహకరించాలని, మంచి కార్యక్రమానికి కలిసి రావాలని కోరుతున్నాను' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# దేశానికి యువతే ప్రాణం

మొదటిపేజీ తరువాయి

2005 నుంచి ఇప్పటి వరకు తనను విశ్వసించి అండగా నిలిచిన యువతకు పవన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిజాయితీ, నిబద్ధత, దేశభక్తి కలిగిన యువతను, చైతన్యవంతమైన నాయకులను తీర్చిదిద్దేందుకు తాను కృషి చేస్తానని పవన్ ప్రతిజ్ఞ చేశారు. నూతన భారత్.. జెన్జెడ్ తరం నుంచి అద్భుతమైన నాయకుల ఆవిర్భావానికి సాక్ష్యంగా నిలుస్తుందన్నారు. జెన్జెడ్ తరం.. బుజ్జగింపు రాజకీయాలు, వంశపారంపర్య రాజకీయాలు, కుల రాజకీయాలు, విభజన రాజకీయాలు, ప్రాంతీయ రాజకీయాలతో విసిగిపోయిందని అభిప్రాయపడ్డారు. ఈ తరం.. జవాబుదారీతనం గల రాజకీయాలను తీసుకురాగల నాయకుల కోసం ఎదురుచూస్తోందని చెప్పారు. అంతేగానీ, ప్రపంచ వేదికలపై భారత్ను బలహీనపరిచే నాయకుల కోసం కాదన్నారు. బలమైన, పటిష్ఠమైన భారత్ను నిర్మించగల నాయకుల కోసం జెన్జెడ్ యువత ఎదురుచూస్తోందని ఎక్స్ ఖాతాలో పవన్ కల్యాణ్ పోస్ట్ చేశారు.

# రూ.2 లక్షల విలువైన పరుపులు పర్చి..

మొదటిపేజీ తరువాయి

"మృతదేహాలు, క్షతగాత్రుల తరలింపు కోసం బెడ్షీట్లు సహా రూ.2 లక్షల సామగ్రి ఇచ్చాం. మానవత్వం కోణంలో అందరూ సమానమే. తోటివారికి సాయం చేయడం నా కర్తవ్యం" అని రియాజుద్దీన్ చెప్పారు. ఈ కుటుంబం దాదాపు నాలుగు దశాబ్దాలుగా హోటల్కు ఎదురుగా పరుపుల దుకాణం నడుపుతోంది. పలువురు స్థానికులూ తమవంతు రెస్క్యూ చర్యల్లో పాల్గొన్నారు. వసీమ్ రాజా అనే వ్యక్తి.. క్షతగాత్రులకు సీపీఆర్ చేశారు. తాను ఓ ఆస్పత్రిలో పనిచేస్తున్నానని, ఆ అనుభవంతో సాయం అందించినట్లు ఆయన తెలిపారు. అగ్నిమాపక సిబ్బందితో కలిసి కొంతమంది.. ఘటనాస్థలం నుంచి మృతదేహాలు, క్షతగాత్రులను తరలించారు. ఇదిలా ఉండగా.. విపత్కర పరిస్థితుల్లో మానవత్వం చాటుకున్న రియాజుద్దీన్, అర్మాన్లపై సోషల్ మీడియాలో ప్రశంసలు వెల్లువెత్తాయి. ఇటువంటి గొప్ప పనులను అభినందించాలని, వారి సేవలను ప్రభుత్వం గుర్తించాలని నెటిజన్లు కోరారు. అదేవిధంగా వారికి జరిగిన నష్టానికి తగిన పరిహారం చెల్లించాలన్నారు.

# పలు కీలక నిర్ణయాలకు ఏపీ మంత్రివర్గం ఆమోదం

మొదటిపేజీ తరువాయి

అమరావతి: ఏపీ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సుమారు 3 గంటలపాటు కొనసాగిన క్యాబినెట్ భేటీలో వివిధ అంశాలపై చర్చించి ఆమోదం తెలిపారు. కృష్ణా నదీ తీరంలో 'అమరావతి ఐ' ప్రాజెక్టు టెండర్లకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఆంధ్రప్రదేశ్ రిజర్వాయర్ల కేజ్ కల్చర్ పాలసీ-2025 ముసాయిదాకు గ్రీన్సిగ్నల్ ఇచ్చింది. మద్దువలస, ఏలేరు రిజర్వాయర్లలో కేజ్ కల్చర్ యూనిట్ల ఏర్పాటు ఆమోదం తెలిపింది.

**క్యాబినెట్ నిర్ణయాల్లో మరికొన్ని..**

ఏపీ ఏవియేషన్ పాలసీ-2026కు ఆమోదం

అమరావతి క్వాంటమ్ వ్యాలీకి కేటాయించిన భూముల రిజిస్ట్రేషన్పై స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు

మానవ అవయవాల మార్పిడి చట్టం అమలుకు ఆర్డినెన్స్ జారీ ప్రతిపాదనకు ఆమోదం

విశాఖ, చీరాలలో బీచ్ షాక్స్ ఏర్పాటుకు వీలుగా ఎక్సైజ్ పాలసీ మార్గదర్శకాలకు గ్రీన్సిగ్నల్

పోలవరం సహా ఇతర సాగునీటి ప్రాజెక్టు పనులకు పరిపాలనా అనుమతుల మంజూరు

హడ్కో నుంచి రూ.300కోట్ల రుణం కోసం ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్కు ప్రభుత్వ హామీ

జులై 1 నుంచి వీబీ-జీ-రాంజీ అమలుకు మంత్రివర్గం ఆమోదముద్ర

పలు సంస్థలకు భూ కేటాయింపులకు అంగీకారం తెలిపిన మంత్రివర్గం

# చార్మినార్ వద్ద ఇరానీ చాయ్ తాగిన కేటీఆర్

మొదటిపేజీ తరువాయి



పాతబస్తీకి వెళ్లినప్పుడు అక్కడి ఇరానీ చాయ్ తాగకపోతే ఆ పర్యటనకు సంపూర్ణత్వమే ఉండదన్నారు కేటీఆర్.? హైదరాబాద్ పాతబస్తీ సంస్కృతికి అద్దం పట్టే ఇరానీ చాయ్ రుచిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇవాళ ఆస్వాదించారు. పాతబస్తీ పర్యటనకు వెళ్లిన ఆయన చార్మినార్కు ఆనుకుని ఉన్న నిమ్రా కేఫ్?ను సందర్శించారు. కేటీఆర్ను కేఫ్? నిర్వాహకులు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఉస్మానియా బిస్కెట్, ఇరానీ చాయ్ రుచిని కేటీఆర్ ఆస్వాదించారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కేటీఆర్ పాతబస్తీ రాకతో చార్మినార్ పరిసర ప్రాంతాల్లో సందడి వాతావరణం నెలకొంది. అనంతరం కేటీఆర్ (ఎక్స్) వేదికగా తన జ్ఞాపకాలను పంచుకున్నారు. "పాతబస్తీకి వెళ్లినప్పుడు అక్కడి ఇరానీ చాయ్ తాగకపోతే ఆ పర్యటనకు సంపూర్ణత్వమే ఉండదు. చార్మినార్ పక్కనే ఉన్న ప్రముఖ నిమ్రా కేఫ్ను సందర్శించి, రుచికరమైన ఉస్మానియా బిస్కెట్లు, ఇరానీ చాయ్ని ఆస్వాదించాను" అని పేర్కొన్నారు.

# శామీర్ పేట్ రైతుల ఆవేదనకు బీజేపీ అండ -- వడ్లు వెంటనే తరలించాలని కలెక్టర్‌కు ఏనుగు సుదర్శన్ రెడ్డి డిమాండ్

- ట్రాక్టర్లతో రోడ్డెక్కిన రైతులకు సంఘీభావం తెలిపిన ఏనుగు సుదర్శన్ రెడ్డి,బుద్ధి శ్రీనివాస్
- వడ్ల తరలింపులో జాప్యంతో ఒక్కో రైతుపై రూ.30 వేల వరకు అదనపు భారం
- బస్తాకు 4 కిలోల కోతలపై రైతుల ఆగ్రహం
- కొనుగోలు కేంద్రాలు,రైస్ మిల్లుల్లో అక్రమ కోతలు జరుగుతున్నాయని ఆరోపణ
- అధికారులు,మిల్లర్లు కుమ్మక్కై రైతులను నష్టపరుస్తున్నారని విమర్శ
- అక్రమాలపై వెంటనే విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్
- రైతు కష్టానికి గిట్టుబాటు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం
- వడ్లు త్వరగా కొనుగోలు చేసి తరలించేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలి





**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

శామీర్ పేట్ మండలంలోని రైతులు కొనుగోలు కేంద్రాల్లో వడ్లు కొనుగోలు చేసి తరలించడంలో జరుగుతున్న జాప్యానికి నిరసనగా ట్రాక్టర్లలో వడ్లు లోడ్ చేసి రోడ్డుపై ధర్నా నిర్వహించారు.శామీర్ పేట్ మండల అధ్యక్షులు కొరివి కృష్ణ ఆధ్వర్యంలో రైతుల ఆందోళనకు మద్దతుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్,మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ రైతులను పరామర్శించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కొనుగోలు చేసిన వడ్లను వెంటనే తరలించేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను డిమాండ్ చేశారు.వడ్లు కొనుగోలు చేసి రోజుల తరబడి తరలించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ట్రాక్టర్లలో లోడ్ చేసిన వడ్లను కాపలా కాయడం,అద్దెలు చెల్లించడం,ఇతర ఖర్చులతో ఒక్కో రైతుకు రోజుకు సుమారు రూ.5 వేల వరకు భారం పడుతోందని,ఇప్పటివరకు పలువురు రైతులకు రూ.30 వేల వరకు అదనపు ఖర్చు అయిందని తెలిపారు.అలాగే వడ్ల కొనుగోలు ప్రక్రియలో బస్తాకు నాలుగు కిలోల వరకు కోతలు విధిస్తున్నారని రైతులు తమ దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు.కొనుగోలు కేంద్రాల్లో రెండు కిలోలు,రైస్ మిల్లుల వద్ద మరో రెండు కిలోల చొప్పున కోతలు వేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.కొంతమంది అధికారులు,రైస్ మిల్లర్లు కుమ్మక్కై రైతులకు అన్యాయం చేస్తున్నారనే ఆరోపణలువినిపిస్తున్నాయని అన్నారు.ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ వెంటనే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని,రైతులకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.రైతులు పండించిన ధాన్యానికి సరైన ధర,పారదర్శకమైన కొనుగోలు విధానం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.రైతుల సమస్యల పరిష్కారానికి భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,రైతులకు అన్యాయం జరిగితే పార్టీ తరఫున మరింత బలమైన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.రెండు మూడు రోజులలో వడ్లను తరలించకపోతే భారతీయ జనతా పార్టీ తరఫున పెద్ద ఎత్తున ధర్నాను మరింత ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నిరుడు అశోక్ కుమార్,గుడి శరత్ కుమార్ అధ్యక్షులు,జిల్లా కార్యదర్శి మల్లెల మహేష్,శరత్ కుమార్,సిహెచ్ వెంకటేష్ మండల కార్యదర్శి,ఎస్టి మోర్చా అధ్యక్షుడు భీమా నాయక్,బిజెపి సీనియర్ నాయకులు స్వామి,నరేందర్,వెంకటేష్,బూతు అధ్యక్షులు మెడబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# 17 ఏళ్లుగా పూర్తి కాని ఘట్‌కేసర్ ఆర్‌ఓబీ.. గిన్నిస్ రికార్డ్స్‌లో నమోదు చేయాలంటూ ప్రజల వినతి!

- 6322 రోజులుగా కొనసాగుతున్న నిర్మాణ పనులు
- ప్రజల ఇబ్బందులపై గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌కు లేఖ పంపిన బీజేపీ నేత ఏనుగు సుదర్శన్ రెడ్డి,జేఏసీ అధ్యక్షులు మారాం లక్ష్మారెడ్డి



**జనసముద్రం న్యూస్ / మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్‌లో నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (ఆర్‌ఓబి) పనులు దాదాపు 17 సంవత్సరాలు గడిచినా పూర్తి కాకపోవడంపై ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో ఘట్‌కేసర్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణంలో జరిగిన అసాధారణ జాప్యాన్ని ప్రపంచ రికార్డుగా నమోదు చేయాలని కోరుతూ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్,లండన్‌కు వినతిపత్రం పంపించారు.మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజల తరఫున ఈ లేఖను సమర్పించారు.శామీర్‌పేట్--ఘట్‌కేసర్ ప్రధాన రహదారిపై,సికింద్రాబాద్--కాజీపేట్ రైల్వే మార్గంలోని ఎల్‌సీ నంబర్-15 స్థానంలో నిర్మిస్తున్న ఈ ఆర్‌ఓబీకి 2009 ఫిబ్రవరి 11న తెలంగాణ అప్పటి ప్రభుత్వం పరిపాలన అనుమతి మంజూరు చేసింది.ప్రారంభంలో రూ.39 కోట్ల అంచనా వ్యయంతో 527.6 మీటర్ల పొడవుతో ఈ ప్రాజెక్టును చేపట్టగా,17 సంవత్సరాలు 3 నెలలు 24 రోజులు గడిచినా పనులు పూర్తికాలేదని పేర్కొన్నారు.మొత్తం 6322 రోజులు,207 నెలలకు పైగా నిర్మాణం కొనసాగుతున్నప్పటికీ,ఇంకా పలు పనులు పెండింగ్‌లో ఉండటం ప్రజల్లో ఆగ్రహానికి కారణమైందన్నారు.ఈ ఆలస్యంతో ఘట్‌కేసర్, శామీర్‌పేట్,హైదరాబాద్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు ప్రతిరోజూ తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు,రోడ్డు ప్రమాదాలు,సమయ నష్టం,ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు.చిన్న పొడవు గల బ్రిడ్జ్ నిర్మాణానికి ఇంత కాలం పట్టడం ప్రపంచంలోనే అరుదైన ఘటనగా పేర్కొంటూ,దీనిని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదు చేయాలని కోరారు.అదేవిధంగా ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన జాప్యానికి బాధ్యులైన మాజీ మంత్రి మరియు ఎమ్మెల్యేలుగా పనిచేసిన వారికి అధికారులు,కాంట్రాక్టర్లు,స్థానిక ప్రజాప్రతినిధులు మరియు సంబంధిత శాఖల బాధ్యతను కూడా గుర్తించి వారికి కూడా స్థానం కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.ప్రజల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని,ఘట్‌కేసర్ ప్రాంత ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని ఏనుగు సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ అంశం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాలని,వెంటనే నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కొమ్మిడి విక్రాంత్ రెడ్డి,అనిల్ గౌడ్,శ్రీకాంత్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# తాడ్వాయి మండల ప్రతినిధి దుబాసి సుధాకర్ : ప్రజా పాలనా తో అభివృద్ధి. గ్రామ సభ లో తీర్మానం



ఈ రోజు కాల్వపల్లి గ్రామ పంచాయతీ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమ చివరి పది రోజుల ముగింపు దశలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల ప్రకారంగా సర్పంచ్ కోరగట్ల సృజన వెంకన్న గారు అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ సందర్భంగా ముఖ్య అతిథిగా అగ్రికల్చర్ ాూా కుమార్ యాదవ్ ాూజూా రాజకుమార్ నుండి ఫ్రామార్ రిజిస్ట్రేషన్ ్రావీ కిసాన్ ద్వారా ప్రతి ఏటా 6000 రూపాయలు పొలంలో గడ్డి కాల్చి రాదు కాల్చి దాని జీవో ద్వారా రైతులకు ఫ్రైను లేదా కేసు నమోదు చెప్పడం జరిగింది ాూ× కమలాకర్ గారు బ్యాగ్ డాగ్స్ వారం ఒక సారి విజిట్ చేయడం మత్తు ప్రదాతలు వాడటం నీ చేద్దాం అన్ని చెప్పడం జరిగింది ాూజు =ఔా ప్రవీణ్ గారు వాటర్ సమస్య పై ఉంటే సమచారం ఇవ్వలరు కరెంట్ అలాగే అందరు కొత్త మీటరు ్రూ వాలు ఆధార్ కార్డు రేషన్ కార్డు కాస్ట్ సర్టిఫికేషన్ ఫోటో ద్వారా కొత్త మీటరు తీసుకోవాలని చెప్పడం జరిగింది కరెంట్ ఆఫీసర్ రమణ సమస్య గురించి చెప్పడం జరిగింది ఖూా మధుసూదన్ గారు సర్టిఫికేషన్ గురించి చెప్పడం అలాగే రెవెన్యూ పట్టాలు వారసత్వం గురించి చెప్పడం జరిగింది అంగన్వాడీ కేంద్రం నుండి టీచర్ బడే శ్రీదేవి ఆలం రాంబాయి సెంటర్ మూడు భవనం ఒకటి నిర్మాణం రెండు సెంటర్ కు భవనాలు లేవు అలాగే పిల్లలు 70 మంది ాఖ+ ఖఖ+ కూడా ఉంది విద్య ఖూా కల్వపల్లి ఎవీ ఈసం నర్సయ్య గారు స్కూల్ పిల్లలు అందరు బడికి పంపించాలి అన్ని చెప్పడం జరుగుతుంది అలాగే నూతన కమిటీ వేయడం జరిగింది వీూూ స్కూల్ ఎవీ కొప్పుల రాజారాం చింత సందీప్ వైద్యం నుంచి ాూచీవీ ఆలం ఆదిలక్ష్మి గారు అందుబాటులో ఉంటున్నాం మహిళా సంఘాలు జూా పురుషోత్తం నారాయణ గారు మొత్తం 47 మహిళా సంఘాలు గ్రూప్ లు ఉన్నాయి జూా 20 సంఘాలు ఒక జూా ఉండాలి కానీ ఒక్కరు ఉన్నారు అలాగే ూా బిల్లింగ్ గిడ్డంగి బిల్లింగ్ కమ్యూనిటీ బిల్లింగ్ మూత్రశాల మొత్తం 53 లక్షలు వచ్చాయి వాటిని తీర్మానం చేసి పంపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిద్దబోయిన కార్తీక్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి పెసా మొబిలైజర్ ఆలం శ్రీను పంచాయతీ కార్యదర్శి రాజేందర్ మాజీ సింగిల్ డైరెక్టర్ యశాడాపు మల్లయ్య వార్డు మెంబర్ ఇర్ప కళ్యాణి కొప్పుల శారద కొప్పుల కార్తీక్ కోరగట్ల సాయికిరణ్ తాటి గంగా మాజీ సర్పంచ్ సిద్దబోయిన శ్రీనివాస్ యాలం శంకరయ్య లు గ్రామ పెద్దలు కొప్పుల కృష్ణారావు గోపబోయిన కొమరయ్యదుబాసి సుధాకర్ పురిషోత్తం నారాయణ లు మహిళా సంఘాల యూత్ సభ్యులు లు తదితరులు పాల్గోన్నారు

# రాజ్యసభ సీటును తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణులకు కేటాయించాలి.

- గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం డిమాండ్.

**జనసముద్రం న్యూస్ జూన్ 4 బ్యూరో చీఫ్**



రాష్ట్ర ప్రభుత్వంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో, ప్రస్తుత ఏపీలో సుమారు గత 20 ఏళ్లకు పైగా తెలుగుదేశం పార్టీ ద్వారా ఏర్పడ్డ ప్రభుత్వాలలో బ్రాహ్మణ మంత్రులు లేరు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్. టి. రామారావు గారి ప్రభుత్వంలో మాత్రమే బ్రాహ్మణ సమాజానికి చెందిన కరణం. రామచంద్ర రావు గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో క్యాబినెట్ మంత్రిగా పనిచేశారు. కనీసం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ స్థానాలు కూడా తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణులకు కేటాయించడం లేదు. ఏపీలో జరిగిన గత అసెంబ్లీ ఎన్నికలలో అత్యధిక శాతం బ్రాహ్మణులు తెలుగుదేశం పార్టీ మిత్రపక్షాలకు ఓట్లు వేశారు.

తమహయాంలోఎమ్మెల్యే, ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించలేకపోయిన శ్రీ చంద్రబాబు కనీసం బ్రాహ్మణులకు ఒక రాజ్యసభ సీటు కేటాయించాలని గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావఝుల. రవికుమార్ డిమాండ్ చేశారు.

అలాగే ప్రభుత్వ నామినేటెడ్ పోస్టులలో, పార్టీ పదవుల పంపిణీలో బ్రాహ్మణులకు తగు ప్రాధాన్యం కల్పించాలని బ్రాహ్మణ సమాజం కోరుతున్నట్లు రవికుమార్ తెలిపారు.

# సంకటహర చతుర్థి సందర్భంగా ఉత్తిష్ఠ గణపతికి విశేష పూజలు

- రుద్రేశ్వరాలయంలో వైభవంగా గణపతి అభిషేకాలు
- ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ ఆధ్వర్యంలో

**ఎల్కతుర్తి మే 4(జనసముద్రం)**



వేయి స్తంభాల రుద్రేశ్వరాలయంలో ఈరోజు సాయంకాలం ప్రదోష సమయమున సంకటహర చతుర్థి సందర్భంగా ఉత్తిష్ఠ గణపతికి వైభవంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పంచామృతాభిషేకం, కుంకుమ--హరిద్ర చూర్ణ విలేపనం, గందోదక, అక్షతలు, పుష్పాలు, నారికేళ జలాలు, నవరసాలతో గణపతి సూక్త మంత్రపఠనముతో అభిషేకం నిర్వహించారు. అనంతరం గరికార్చన, పుష్పార్చన, చిత్రాన్న నైవేద్యం, నీరాజనం, మంత్రపుష్పాలు సమర్పించారు.ఈ సందర్భంగా వందలాది మంది భక్తులు ఉత్తిష్ఠ గణపతిని దర్శించుకుని తమ కోరికలు నెరవేరాలని, విఘ్నాలు తొలగిపోవాలని ప్రార్థించారు.గణపతి జ్ఞానం, ఐశ్వర్యం, ఆనందానికి మూలమని, ప్రతి శుభకార్యంలో గణపతి ఆరాధనకు విశిష్ట స్థానం ఉందని అర్చకులు వివరించారు.కావ్యకంఠ గణపతి ముని చెప్పిన “తం గణపతియో విస్మరతి లోకే సంతత మభాగ్యో మజ్జతి సశోకే” అనే సూక్తిని ఉటంకిస్తూ, గణపతి ప్రథమ దైవమని తెలిపారు.ఋగ్వేదం, యజుర్వేదాలలో గణపతి మహిమను వివరిస్తూ, దేవగణాలకు నాయకుడిగా గణపతిని వేదాలు స్తుతించాయని పేర్కొన్నారు.వైదిక కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ (అసిస్టెంట్ కమిషనర్ క్యాడర్), ప్రణవ్, పెండ్యాల సందీప్ శర్మ, శ్రవణ్ నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మధుకర్, రామకృష్ణ, రజిత తదితరులు భక్తులకు విశేష సేవలు అందించారు.

# రైల్వే అండర్‌పాస్ పనులు వేగవంతం చేయాలి -- ఎమ్మెల్యేను కోరిన సీపీఐ నాయకులు

**మల్కాజ్‌గిరి 04 జూన్ (జనసముద్రం న్యూస్):**



మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని రైల్వే క్రాసింగ్ అండర్‌పాస్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సీపీఐ మల్కాజ్గిరి మండల సమితి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కోరింది. ఈ మేరకు వారి క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ, అండర్‌పాస్ నిర్మాణం పూర్తయితే ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, వేలాది మంది ప్రయాణికులకు ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. పనుల పురోగతిని వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.

నిర్మాణ పనుల కారణంగా ఇళ్లు, ఆస్తులు కోల్పోతున్న కుటుంబాలకు న్యాయమైన నష్టపరిహారం అందించడంతో పాటు వారి సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అభివృద్ధి పనులతో పాటు బాధితుల సంక్షేమాన్ని కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

అదేవిధంగా, మల్కాజ్గిరిలో పలు ప్రాంతాల్లో పైప్‌లైన్ పనుల అనంతరం రోడ్లను సక్రమంగా పునరుద్ధరించకపోవడం వల్ల గుంతలు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వర్షాకాలం ప్రారంభమయ్యే లోపే ఆ రోడ్లను మరమ్మత్తు చేసి ప్రమాదాలను నివారించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకుడు సీహెచ్ దశరథ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు టీ యాదయ్య గౌడ్, మండల కార్యదర్శి కాసర్ల నాగరాజు, పి. సత్యనారాయణ అడ్వకేట్, జె. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాల వైద్యులు సిబ్బంది పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి





- కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముల్లి జంగయ్య యాదవ్

**జనసముద్రం న్యూస్ / మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:**

మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్కేసర్ డివిజన్ పరిధిలో గల ప్రభుత్వ వైద్య శాలను సందర్శించిన ఘట్కేసర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముల్లి జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా ముల్లి జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాల వైద్యులు అదేవిధంగా హాస్పిటల్ సిబ్బంది పేద ప్రజలకు మెరుగైన వైద్యం అదేవిధంగా మెరుగైన సాకర్యలు అందించడం లేదని ప్రజల ద్వారా విషయం తెలుసుకొని గురువారం రోజు హాస్పిటల్ సూపరింటెండెంట్ లింగమూర్తి తో సమావేశం ఏర్పాటు చేసి,పేద ప్రజల కోసం ప్రభుత్వం వైద్యశాలకు అన్ని సౌకర్యం అందజేస్తున్న,వైద్యులు ప్రజల పట్ల నిర్లక్ష్యం వహించడం సరికాదని,ప్రజలు బాగుంటేనే మనమంతా బాగుంటాం అని తెలుపుతూ,వారికీ మనతో అందే ప్రతి వైద్యం మీరు చేయాలనీ,మీతో కానీ యెడల గాంధీ హాస్పిటల్ కి రిఫర్ చేయాలనీ తెలిపారు.సిబ్బంది కూడా వారి సమయ సూచికను పాటిస్తూ,ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వారికీ సేవ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్,ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్,మొయినార్టీ సీనియర్ నాయకులు ఖయ్యూమ్,యూత్ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,నాయకులు సత్తి రెడ్డి,అభిలాష్ యాదవ్,సాయి యాదవ్,వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న పనులను పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 5**



కూకట్పల్లి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 2 కాలనీ లోని రోడ్ నెంబర్ 43 లో డ్రైనేజ్ మరియు సీసీ రోడ్డు కు సంబంధించిన పెండింగ్ వర్క్ ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా వెంకటేష్ గౌడ్ కాలనీ పర్యటించి సమస్యను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్విన్ కాలనీ ఫేస్ 2 కాలనీ లోని రోడ్డు నెంబర్ 43 లో పెండింగ్ లో ఉన్న డ్రైనేజ్ లైన్ నిర్మాణ పనులను శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పి.ఎ.సి చైర్మన్ అరెకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి, సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పూర్తి చేస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. డ్రైనేజ్ లైన్ నిర్మాణం పూర్తయ్యాక సీసీ రోడ్డు కూడా త్వరగా నిర్మించి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, కృష్ణారావు, కట్టా శ్రీనివాస్, చైతన్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 4, 2026:**
ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో ప్రభుత్వం చేపట్టిన గ్రామ/డివిజన్/వార్డు సభలలో భాగంగా గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం రాపల్లి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన గ్రామసభకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి వెంకట్ రెడ్డి, మండల విద్యాధికారి తిరుపతి, సర్పంచ్ రామ్ రెడ్డి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళి 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో ప్రత్యేక సభలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈసారి వర్షం తక్కువగా ఉన్నందున తదనుగుణంగా సాగు చేయగల పంటలను రైతులు ఎంపిక చేసుకోవాలని, ఆ దిశగా వ్యవసాయ, విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. యూరియా పంపిణీకి సంబంధించి యాప్ లో నమోదు చేయబడిన రైతులు, పంట, సాగు వివరాలకు అనుగుణంగా విడతల వారీగా యూరియా అందించడం జరుగుతుందని తెలిపారు. ఒకే రకమైన పంట సాగు చేయడం వలన భూసారం తగ్గుతుందని, ఈ పరిస్థితిని



అధిగమించేందుకు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని, నానో యూరియా, డి ఎ పి, ప్రభుత్వం చేవీకరించబడిన విత్తనాలను మాత్రమే రైతులు వినియోగించాలని తెలిపారు. భూమి రకాన్ని బట్టి దాదాపు పత్తి పంట ఎకరానికి 14 నుండి 15 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని, రైతులకు మద్దతు ధర అందించడం జరుగుతుందని తెలిపారు. చిన్న, సన్న కారు రైతులు ప్రత్యామ్నాయంగా కూరగాయల పంటల సాగుపై దృష్టి సారించాలని, పంట సాగుకు ప్రభుత్వం రాయితీ అందిస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని లబ్ధి పొందాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టడం ద్వారా ఈ సంవత్సరం ఇప్పటివరకు ఎలాంటి డెంగ్యూ కేసులు నమోదు కాలేదని, ఇలాగే కొనసాగించినట్లయితే వ్యాధుల నియంత్రణ సులభతరం అవుతుందని తెలిపారు. ప్రతిరోజు తడి, పొడి చెత్తను సేకరించాలని, ఉపయోగపడే వ్యర్థాల ద్వారా కంపోస్టు చేసి రైతులకు అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం, జనగణన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సమగ్ర సవరణ కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని, ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. జన గణన ప్రక్రియలో వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. విద్యావవస్థ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. జూనియర్ కళాశాలలలో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని, ఈ విద్యా సంవత్సరం వార్షిక ఫలితాలలో దాదాపు 98 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగిందని తెలిపారు. ఈ వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు కార్యాచరణతో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. వైద్యం, విద్య, మహిళా రక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు అంశాలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ప్రజలకు ఎదురయ్యే సమస్యలపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల తహసీల్దార్ల దృష్టికి తీసుకురావచ్చని, టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంపై అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేస్తుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల కోసమే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు,

**●మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 4, 2026:**
ప్రజల కోసమే ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక సభలలో భాగంగా గురువారం చెన్నూర్ మున్సిపల్ పరిధిలో చేపట్టిన వార్డు సభ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్, మండల పంచాయతీ అధికారి అజ్మత్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ ప్రజల కోసమే ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. మండలంలోని అక్కపల్లి గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ఘన వ్యర్థాల నిర్వహణపై గ్రామస్తులు అవగాహన కలిగి ఉండాలని, ఇంటి వద్దనే వ్యర్థాలను పొడి, తడి, శానిటరీ, ప్రత్యేక సంరక్షణ వ్యర్థాలుగా వేరు చేయడం ద్వారా పరిశుభ్రమైన గ్రామ వాతావరణాన్ని నెలకొల్పవచ్చని వివరించారు. వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, పునర్వినియోగం, కంపోస్టింగ్ విధానాలపై సూచనలు చేశారు. "స్వచ్ఛ గ్రామ్ -- సురక్షిత జలవాయు" కార్యక్రమం లక్ష్యాలు, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పుల ప్రభావాల తగ్గింపు కోసం గ్రామస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై వివరించారు. "జల సంరక్షణ -- మన సంరక్షణ"కార్యక్రమం కింద నీటి వనరుల పరిరక్షణ, వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల సంరక్షణ, నీటి వినియోగంలో పొదుపు చర్యల ప్రాముఖ్యత, రానున్న





వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాలు, పట్టణాలు వర్షాకాల సన్నద్ధతపై ప్రత్యేక దృష్టి సారించాలని, కాలువల శుభ్రత, నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు పరిశుభ్రత పాటించాలని తెలిపారు.
రైతులు సాంప్రదాయ పంటలతో పాటు పంటల వైవిధ్యీకరణ ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చని, నీటి లభ్యత, మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగు, సేంద్రియ వ్యవసాయం, ఆధునిక సాగు పద్ధతులను అనుసరించాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, లభించే ప్రయోజనాలు వివరించి అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన -- ప్రజా ప్రణాళిక వారాంత కార్యక్రమాల లక్ష్యాలు, గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం, ప్రణాళికాబద్ధ అభివృద్ధి ప్రాముఖ్యతను వివరించారు.
చల్లాయిపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన పరిసరాలలో నిర్మించవలసిన భూగర్భ మరుగుదొడ్ల పనులకు సంబంధించి మార్కింగ్‌లు పూర్తి చేయించి పనులు ప్రారంభించి పనులను వేగవంతం చేయాలని సర్పంచ్, సంబంధిత అధికారులను ఆదేశించారు.
అనంతరం చెన్నూరు మున్సిపాలిటీ పరిధిలోని 6, 8 వార్డుల ప్రత్యేక వార్డు సభలలో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్‌పర్సన్ నాయకపు వినయ్, చెన్నూరు సి.ఐ, బన్సీలల్, వివిధ శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటి వృథాను నివారించడం, పర్యావరణ పరిరక్షణ, ప్రజా ఆరోగ్య అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని తెలిపారు. రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాల పాటింపు ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం ప్రాముఖ్యత, ఓటరు జాబితా నవీకరణలో ప్రజల భాగస్వామ్యం అవసరాన్ని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.
ఈ కార్యక్రమాల్లో ఏఈఓలు, పోలీసు శాఖ సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్

# ప్రకృతి ప్రసాదాన్ని ఆస్వాదించిన ప్రజలు

**●మండల వ్యాప్తంగా వర్షానికి హర్షం: సర్పంచ్ లావణ్య శేషు**

**ఎల్కతుర్తి, జూన్ 4:(జనసముద్రం)**
హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో గురువారం సాయంత్రం కురిసిన తొలకరి వర్షం ప్రజలకు ఎండల నుంచి ఉపశమనం కలిగించింది. గత మూడు నెలలుగా మండిపోతున్న ఎండలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు వర్షం కురవడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మునిగడప లావణ్య, శేషు మాట్లాడుతూ, గత కొన్ని నెలలుగా నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు ఎండల



ప్రభావానికి గురై అస్వస్థతకు లోనయ్యారని పేర్కొన్నారు. గురువారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారి తొలకరి వర్షం కురవడంతో ఉష్ణోగ్రతలు తగ్గి చల్లదనం నెలకొన్నదన్నారు. దీంతో ప్రజలు ఎండల నుంచి ఉపశమనం పొందారని చెప్పారు. ఎండల తీవ్రత కారణంగా పాఠశాలలకు సెలవులు ప్రకటించగా, తల్లిదండ్రులు పిల్లలను ఎండలో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకున్నారని తెలిపారు. పార్కులు, పిక్నిక్ ప్రాంతాలు, ఇతర బహిరంగ ప్రదేశాలకు వెళ్లకుండా పిల్లలను సంరక్షించారని పేర్కొన్నారు. తొలకరి వర్షంతో వాతావరణం ఆహ్లాదకరంగా మారడంతో ప్రజల్లో కొత్త ఉత్సాహం నెలకొన్నదని, రైతులు కూడా ఈ వర్షాన్ని స్వాగతిస్తున్నారని అన్నారు. మండల వ్యాప్తంగా ప్రజలు వర్షానికి సంతోషం వ్యక్తం చేస్తూ ప్రకృతి ప్రసాదాన్ని ఆస్వాదించారు.

# దేవరకొండ నూతన ఆర్డీఓ పద్మప్రియను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్టీఐఏఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా. కొర్ర కిషన్ నాయక్

**జన సముద్రం న్యూస్.జూన్ 4.దేవరకొండ. జిల్లా. నల్గొండ**
దేవరకొండ డివిజన్ నూతన రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి పద్మప్రియ ని గురువారం ఆర్టీఐ యాక్టివిస్ట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొర్ర కిషన్ నాయక్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.
?ఈ సమావేశంలో భాగంగా దేవరకొండ డివిజన్ పరిధిలోని పలు ప్రజా సమస్యలు, పరిపాలనాంశాలపై చర్చించారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ పాలనలో పారదర్శకతను పెంచేందుకు, నిరుపేదలకు, అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చూడాలని కోరారు
?ఈ సందర్భంగా డాక్టర్ కొర్ర కిషన్ నాయక్



మాట్లాడుతూ.నూతన ఆర్డీఓ పద్మప్రియ నాయకత్వంలో దేవరకొండ డివిజన్ లోని రెవెన్యూ వ్యవస్థ మరింత బలోపేతం కావాలని, ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం కాగలవని ఆశిస్తున్నాం. సమాచార హక్కు చట్టం కార్యకర్తలకు, ప్రజలకు పరిపాలనను మరింత చేరువ చేయడంలో నూతన అధికారిణి చొరవ చూపాలని ఆర్టీఐఏఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా,, కొర్ర. కిషన్ నాయక్ కొరా రు

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి,

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 4, 2026: మంచిర్యాల**
జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతుల వద్ద నుండి త్వరగా కొనుగోలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని వేమనపల్లి మండలం గొర్లపల్లి, కొత్తపల్లి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో, దస్నాపూర్ గ్రామంలో ఐ కె పి ఆధ్వర్యంలో, నీల్వాయి గ్రామంలో డి సి ఎం ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, ధాన్యం తరలింపునకు అదనపు లారీలు సమకూర్చాలని తెలిపారు. కోటపల్లి మండలం సర్వాయిపేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ



సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కొనుగోలు కేంద్రం, భీమారం మండలం అర్కపల్లి గ్రామంలో ఐ కె పి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం ను సందర్శించి కొనుగోలు, రవాణా ప్రక్రియలను పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులు, గోదాములకు తరలించడం జరుగుతుందని, ఈ క్రమంలో తరలించబడిన ధాన్యాన్ని లారీల నుంచి త్వరితగతిన దిగుమతి వేగవంతం చేసి, లారీల నిల్వ సమయాన్ని తగ్గించాలని సూచించారు. అవసరమైన మేరకు లారీలను సమకూర్చే విధంగా గుత్తేదారులు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ జలాల పెంపుదలకు బంగారు నినాదం

**●ఎంపీడీవో ఎన్. విజయకుమార్ పిలుపు**

**ఎల్కతుర్తి, జూన్ 4(జనసముద్రం)**
భూగర్భ జలాల సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎల్కతుర్తి మండల ఎంపీడీవో ఎన్. విజయకుమార్ సూచించారు. వర్షపు నీటిని వృథా కాకుండా నిల్వ చేసి భూమిలోకి ఇంకించే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన "ప్రతి ఇంటికొక ఇంకుడు గుంత -- ప్రతి పొలానికొక పంట కుంట -- ప్రతి ఊరికొక ఊట కుంట" అనే బంగారు నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఇంటి పైకప్పులపై పడే వాన నీటిని ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి పంపిస్తే బోర్లు, బావుల్లో నీటి మట్టం పెరుగుతుందని తెలిపారు. అలాగే ప్రతి రైతు తన పొలంలో పంట కుంట ఏర్పాటు చేసుకుంటే వర్షపు నీరు నిల్వ ఉండి పంటలకు ఉపయోగపడటంతో పాటు భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. గ్రామాల్లో ఊట కుంటలు, చెక్‌డ్యాములు నిర్మించడం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసి గ్రామ పరిసరాల్లో నీటి వనరులను అభివృద్ధి చేయవచ్చని పేర్కొన్నారు. వాన చినుకు ఒక్కటి కూడా వృథా కాకుండా సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. "జలమే జీవం -- జల సంరక్షణ





మనందరి బాధ్యత" అని ఎంపీడీవో ఎన్. విజయకుమార్ తెలిపారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలో వివిధ శాఖల సమీక్ష

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
బీబీనగర్ మండల పరిధిలోని జమీలాపేట్ గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామసభ లో వివిధ శాఖలతో సమీక్ష నిర్వహించబడింది. గ్రామంలో ఉన్న సమస్యలపై చర్చించడం జరిగింది. ముఖ్యంగా మంచినీటి,వీధుల పరిశుభ్రత,వ్యవసాయం,విద్యుత్,ఇందిరమ్మ ఇల్లు,కొత్త పెన్షన్లు,ఉపాధి హామీ,చెరువు కుంటలు మరమ్మత్తులు,డ్రగ్స్ నిర్మూలన,రోడ్డు భద్రత,బడిబాట మొదలగు వాటిపై అవగాహన నిర్వహించారుఈ కార్యక్రమంలో జమీలాపేట్ గ్రామ సర్పంచ్ బండారి మహేందర్,ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మార్వో శ్యామ్ సుందర్ రెడ్డి,బీబీనగర్ సీఐ ప్రభాకర్ రెడ్డి,వివిధ



శాఖలకు సంబంధించిన మండల అధికారులు మరియు ఉప సర్పంచ్ బాలమణి మల్లేష్ యాదవ్,పాలకవర్గ సభ్యులు కొడిమిళ్ళ శ్రీనివాస్ రెడ్డి,గోపాల్ రాజు,గడ్డం అరుణ,చీనాల సత్యమ్మ,గంగాధర్,బండారు సురేష్,మాజీ ఎంపీటీసీ కొమ్మిడి సుభాష్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ శ్రీకాంత్ యాదవ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మరణించిన కార్మికునికి ఆర్థిక సహాయం ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో 56000 ఆర్థిక సాయం వారి కుటుంబానికి అందజేసినారు





**జన సముద్రం న్యూస్ జూన్ 5 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ రిపోర్టర్ అలవాల రవి.**
హుజూర్నగర్ టౌన్ నందు శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహ ఫార్ బాండ్ నందు డ్రైవర్ గా విధులు నిర్వహించిన షేక్ జాన్మియా అకాల మరణం పొందడంతో వారి కుటుంబానికి ఈరోజు పెద్దకర్మ కార్యక్రమం సందర్భంగా ఐఎన్టీయూసీ. టీఎస్ ఆర్ కే వి. సిఐటియు కార్మిక సంఘాల నాయకులు జాన్మియా కుటుంబానికి 56000 నగదు అందజేసి జాన్మియా కు ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు హ్యాపీ సంఘ నేతలు సలికంటి జానయ్య చాలువాది సైదులు ఇంటి తిరుపతయ్య వారు మాట్లాడుతూ తమతోటి కార్మికుడు షేక్ జామియా తమ మధ్య లేని లోటు కార్మికులకు అని వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఈ కార్యక్రమంలో చింతకాయల రాము గడ్డం నాగరాజు బండారం పర్వతాలు వీరయ్య ఆంజనేయులు చల్లా శ్రీను చలి కంటి జనార్ధన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# పడమటి సోమారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా ఆల్వా రామకృష్ణారెడ్డి

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
బీబీనగర్ మండల పరిధిలోని పడమటి సోమారం గ్రామంలో మాజీ జెడ్పిటిసి సంధిగారి బసవయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన అధ్యక్షునిగా ఆల్వా రామకృష్ణారెడ్డి,ఉపాధ్యక్షులు బొమ్మగోని లక్ష్మణ్ గౌడ్,ప్రధాన కార్యదర్శి గండు లింగం యాదవ్,కార్యదర్శి బుర్రి బిక్షపతి గౌడ్,కోశాధికారి ఎర్రుల పరమేష్.సోషల్ మీడియా అధికార ప్రతినిధులు 1.జెమ్మిగారి సంతోష్,2.సందిగారి హరిప్రసాద్,3.మండీల శివకాంత్ రెడ్డి.యూత్ అధ్యక్షులు గండు రాజు యాదవ్,ఉపాధ్యక్షులు జెమ్మిగారి శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి ఆలకుంట్ల శేఖర్,కార్యదర్శిగా మంద ప్రకాష్ లను ఎన్నుకోవడం జరిగింది.



# సమగ్ర సవరణ కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 4, 2026 :**






ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, ప్రత్యేక ఉపపాలన అధికారి డి.చంద్రకళ లతో కలిసి ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 25 నుండి జూలై 24వ తేదీ వరకు ఇంటింటి గణన చేపట్టాలని, ఎన్యుమరేషన్ ఫారం నమోదు తర్వాత బూత్ స్థాయి అధికారులు వివరాలను పరిశీలించాలని, సరైన అర్హత గల ఓటర్ల ముసాయిదా జాబితా తయారుచేసి, నివేదికల పరిశీలించి హేతుబద్ధీకరించిన ముసాయిదా జాబితాను 31 తేదీన ప్రచురించాలని తెలిపారు. జూలై 31వ తేదీ నుండి ఆగస్టు 30వ తేదీ వరకు ముసాయిదా జాబితాపై వచ్చిన ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరించాలని, జూలై 31 వ తేదీ నుండి సెప్టెంబర్ 28వ తేదీ వరకు ఎన్యుమరేషన్ ఫారాలపై నిర్ణయం, ఫిర్యాదులు, అభ్యంతరాలు పరిష్కరించే దిశగా ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని, ఒక పోలింగ్ కేంద్రం పరిధిలోని కుటుంబానికి సంబంధించిన ఓటర్లు అందరూ ఒకే పోలింగ్ కేంద్రం పరిధి లోనికి వచ్చే విధంగా జాబితా రూపొందించాలని తెలిపారు. మ్యాపింగ్, ఓటర్ల తొలగింపు ప్రక్రియలలో రాజకీయ పార్టీల నుండి నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్ల సహకారం తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని, అర్హత గల ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా చూడాలని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా 2 ఆపైన ఓటరు గుర్తింపు కార్డులు కలిగి ఉన్నట్లయితే స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, ఒకరికి ఒక ఓటరు గుర్తింపు కార్డు మాత్రమే ఉండాలని, విషయమై ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి ఎక్కువ కార్డులు కలిగి ఉన్నట్లయితే ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మరణించిన వారి వివరాలు ఎట్టి పరిస్థితులలో జాబితాలో రాకూడదని, ఒకవేళ తుది జాబితాలో మరణించిన వారి వివరాలు వచ్చినట్లయితే సంబంధిత బూత్ స్థాయి అధికారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వివరాల సేకరణ, ఫారాల పూరింపు, జాబితా పరిశీలన, ఇతర అంశాలపై బూత్ స్థాయి అధికారులు, రాజకీయ పార్టీలచే నియమింపబడిన బూత్ స్థాయి ఏజెంట్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, పూరింపు, 2002 ఓటర్ల జాబితాలో వివరాల పరిశీలన, చిరునామా మారినట్లయితే వివరాల నవీకరణ, ఎన్యుమరేషన్ ఫారం లో సవరణ ప్రక్రియలు సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాల వయసు వచ్చే ఓటర్లు ఇంటింటి గణన కార్యక్రమంలో ఫారం 6, డిక్లరేషన్ ఫారం పొంది దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారం పూరించడంలో, ఓటర్ల వివరాలు వెతకడంలో ఓటర్లు టోల్ ఫ్రీ ఓటర్ హెల్ప్ లైన్ నెంబర్ 1950, ఆన్లైన్ లో ఫ్ట్రీజూం://ఒశీవతీం.వఎఱ.స్త్రశీజ.ఱఅ వెబ్ సైట్ లో, ఙజ×చీఙ యాప్ లో సంప్రదించవచ్చని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ సజావుగా సాగేలా, స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు బూత్ స్థాయి అధికారులకు సహకరించాలని తెలిపారు.అనంతరం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును త్రైమాసిక తనిఖీలలో భాగంగా ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈవీఎం గోదాము వద్ద నిరంతర భద్రతా చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఈవీఎం రక్షణ దిశగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు గంజాయి టెస్టింగ్ కిట్స్......






**•డి - అడిక్షన్ ద్వారా గంజాయి తాగేవారిలో మార్పు తీసుకొస్తున్న మహబూబాబాద్ జిల్లా పోలీసులు..**

**•మహబూబాబాద్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం -- ఎస్పీ డాక్టర్ శబరీష్, ఐపీఎస్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 4**

మహబూబాబాద్ జిల్లాలో గంజాయి వినియోగం, రవాణా, విక్రయాలను పూర్తిగా నిర్మూలించి జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు జిల్లా పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపట్టిందని జిల్లా పోలీసు అధికారి డాక్టర్ శబరీష్, ఐపీఎస్ తెలిపారు.గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు మరియు వినియోగాన్ని అరికట్టేందుకు జిల్లాలో ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం నిఘా నిర్వహిస్తున్నాయని తెలిపారు. డీఎస్పీల పర్యవేక్షణలో సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది రాత్రి వేళల్లో విస్తృతంగా గస్తీ నిర్వహిస్తూ అనుమానాస్పద ప్రాంతాలు, నిర్జన ప్రదేశాలు, యువత ఎక్కువగా గుమికూడే ప్రాంతాలు, గంజాయి వినియోగానికి అవకాశం ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు.

గంజాయి గుర్తింపునకు ఉపయోగపడే అత్యాధునిక 4000 గంజాయి టెస్టింగ్ కిట్లు ప్రస్తుతం జిల్లా పోలీసు శాఖకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని ఎస్ఐలు, పోలీసు సిబ్బంది ఈ కిట్లను విధుల్లో భాగంగా వెంట తీసుకెళ్తూ అనుమానిత వ్యక్తులు లేదా పదార్థాలను అక్కడికక్కడే పరీక్షించి కేవలం 10 నిమిషాల్లో ఫలితాలు పొందగలరని చెప్పారు. దీంతో గంజాయి సేవిస్తున్న వారిని, గంజాయి కలిగి ఉన్న వారిని వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం మరింత సులభమవుతుందని తెలిపారు.

గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలకు బానిసైన వ్యక్తులు తిరిగి సాధారణ జీవితంలోకి రావడానికి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో డీ-అడిక్షన్ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. మత్తు పదార్థాల అలవాటు నుండి బయటపడాలనుకునే వారు లేదా వారి కుటుంబ సభ్యులు పోలీసులను సంప్రదిస్తే కౌన్సెలింగ్, వైద్య సహాయం మరియు సంబంధిత డీ-అడిక్షన్ కేంద్రాల ద్వారా పునరావాస సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. యువతను వ్యసనాల బారినుంచి రక్షించడం కూడా పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని అన్నారు.

గంజాయి సేవించడం, నిల్వ ఉంచడం, విక్రయించడం లేదా రవాణా చేయడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని, ఇటువంటి కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కఠినమైన కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.జిల్లాలో ఎక్కడైనా గంజాయి విక్రయం, వినియోగం లేదా రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే 8712656999 నంబర్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక నిఘా ఉంచాలని, గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలని సూచించారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రజలు, మీడియా ప్రతినిధులు, విద్యాసంస్థల యాజమాన్యాలు, ప్రజాప్రతినిధులు పోలీసులకు సహకరించి మహబూబాబాద్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు భాగస్వాములు కావాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

గంజాయి నిర్మూలన కోసం జిల్లా పోలీసు శాఖ నిరంతరం కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తోందని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, ఐపీఎస్ స్పష్టం చేశారు.

# ఎన్ ఎఫ్ సి నగర్ పిట్టల ఆర్గానిక్స్‌కు జాతీయ గుర్తింపు-వైయస్సార్

**•ప్రకృతి వ్యవసాయంపై విద్యార్థుల పరిశోధనలు**

**•ఢిల్లీ,ముంబై విద్యార్థుల బృందాల సందర్శనతో పిట్టల ఆర్గానిక్స్ ప్రత్యేక ఆకర్షణ**

**•సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది:ఏనుగు సుదర్శన్ రెడ్డి**

**•రైతులకు అవసరమైన మౌలిక సహకారం అందించి ప్రకృతి వ్యవసాయాన్ని బలోపేతం చేయాలి**

**జనసముద్రం న్యూస్ / మేడ్చల్**



**నియోజకవర్గ ప్రతినిధి:**

మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఘట్‌కేసర్ డివిజన్ ఎన్ ఎఫ్ సి నగర్‌లో ఉన్న పిట్టల ఆర్గానిక్స్ వ్యవసాయ క్షేత్రాన్ని గురువారం రోజున దేశంలోని ప్రముఖ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు సందర్శించారు.ఢిల్లీలోని అంబేద్కర్ యూనివర్సిటీ విద్యార్థులు,ముంబైతో పాటు పిలాని ప్రాంతానికి చెందిన విశ్వవిద్యాలయ విద్యార్థులు తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించే ప్రకృతి వ్యవసాయ విధానాలపై పరిశోధనలో భాగంగా పిట్టల ఆర్గానిక్స్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా పిట్టల ఆర్గానిక్స్ ఫౌండర్ పిట్టల శ్రీశైలం కి విద్యార్థులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.వ్యవసాయ రంగంలో వినూత్న ప్రయోగాలు చేస్తూ ప్రకృతి వ్యవసాయానికి ఆదర్శంగా నిలుస్తున్న పిట్టల ఆర్గానిక్స్‌లో పరిశోధనలు నిర్వహించడం తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు వచ్చి ప్రకృతి వ్యవసాయంపై అధ్యయనం చేయడం ఘట్‌కేసర్ ప్రాంతానికి గర్వకారణమని అన్నారు.పిట్టల ఆర్గానిక్స్ వంటి వ్యవసాయ క్షేత్రాలు రైతులకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.వ్యవసాయాభివృద్ధి కోసం ప్రభుత్వం రైతులకు ఇచ్చే హామీలకే పరిమితం కాకుండా,రైతులకు నిజంగా అవసరమైన సౌకర్యాలు,సాంకేతిక సహకారం మరియు ప్రోత్సాహకాలను అందించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రస్తుతం కనుమరుగవుతున్న సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పునరుద్ధరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి రైతు సేంద్రియ ఎరువుల ఆధారంగా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తే ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందడంతో పాటు రైతులకు కూడా అధిక లాభాలు చేకూరుతాయని తెలిపారు.తక్కువ నీరు,తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించే ప్రకృతి వ్యవసాయ పద్ధతులు భవిష్యత్ వ్యవసాయానికి దిక్సూచిగా నిలుస్తాయని ఏనుగు సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.

# బడి బాట సమర్ధవంతంగా నిర్వహించాలి...





**•ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు ఆదేశించారు...**

**•జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ జిల్లా, ప్రతినిధి, జూన్ 04( జన సముద్రం న్యూస్):-**

గురువారం కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్లో విద్యాధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ఈ విద్యా సంవత్సరం మెరుగైన విద్యా ప్రమాణాల లక్ష్యంగా ముందుకు పోతూ బడి బాట సమర్ధవంతంగా నిర్వహించాలని,విద్యార్థుల తక్కువ నమోదు పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థుల నమోదు పెంచుటకై గ్రామంలోని ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలని, కనీస సామర్థ్యాలు అయినటువంటి చదవడం రాయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పాఠశాలల్లో ఏర్పాటు చేసే మౌలిక వసతుల గురించి తల్లిదండ్రులకు వివరించాలని, వీటి ఆధారంగానే పాఠశాలలకు ప్రగతి సూచికలు ఇవ్వబడతాయని ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రీ ప్రైమరీ పాఠశాలలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అలాగే ఎఫ్ఆర్ఎస్, ఇతర అంశాలపై దృష్టి పెట్టి సరియగు చర్యలు గైకొనాలని సూచించారు ,జిల్లాలోని భవిత కేంద్రాల బలోపేతానికి కృషి చేయాలని, కొత్త ప్రీ ప్రైమరీ విభాగాలను ప్రారంభించాలని, విద్యార్థుల సంఖ్యలేని పాఠశాలలను తిరిగి ప్రారంభించాలని, పాఠ్యపుస్తకాల పంపిణీ చేయాలని, స్వయం సహాయక బృందాల చేత పిల్లలకు యూనిఫామ్ కుట్టించాలని, నూతన టెక్నాలజీ ఏఐ, డిజిటల్ తరగతులను నిర్వహించాలని, విద్యాశాఖ బలోపేతానికి ప్రత్యేక కార్యచరణ ప్రకారం ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు, చీఫ్ మానిటరింగ్ ఆఫీసర్ రాజు, ఏ ఎం ఓ సుదర్శన మూర్తి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో 37 రోజులుగా కొనసాగుతున్న చలివేంద్రం -- మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మైనంపల్లి శివాంక్ బాబు

**మల్కాజ్‌గిరి**

**04 జూన్ (జన సముద్రం న్యూస్):**

మల్కాజిగిరి సీసీపీఎల్ సమీపంలో ఎంఎస్ఎస్ఓ, జీఎన్‌వీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం విజయవంతంగా 37 రోజులుగా కొనసాగుతోంది. ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు గత 37 రోజులుగా ఉచితంగా తాగునీరు, మజ్జిగ పంపిణీ చేస్తున్నామని నిర్వాహకులు జీఎన్‌వీ సతీష్ కుమార్ తెలిపారు.గురువారం




నిర్వహించిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కుమారుడు మైనంపల్లి శివాంక్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులను అభినందిస్తూ, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రాందాస్ సంతోష్ ముదిరాజ్, కన్న, జంగాల శ్రీరామ్ యాదవ్, పిట్టల నాగరాజు, సురేష్ సింగ్, సుధాకర్, ఇస్తారి, శ్రీధర్, రాజు, ఏకొండ చారి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సాజిద్ కుటుంబానికి జిల్లా ఐ జేయు అధ్యకుడి పరామర్శ

**కోరుట్ల నియోజకవర్గం జన సముద్రం న్యూస్ జూన్ 4 మహమ్మద్ అఫ్రోజ్ మెట్‌పల్లి, :**



టి యు డబ్ల్యు జే (ఐజేయు) జగిత్యాల కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా తండ్రి మృతి పట్ల టి యు డబ్ల్యూ జే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు సంతాపం వ్యక్తం చేశారు. గత వారం రోజుల క్రితం వారి తండ్రి మరణించగా, గురువారం జిల్లా ఐ జేయు అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్న వారు, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఐ జేయు జనరల్ సెక్రెటరీ సంపూర్ణ చారి, క్యాషియర్ వేణు గోపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేణుగోపాల చారి, మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బూరం సంజీవ్, ఉపాధ్యక్షులు మొహమ్మద్ అఫ్రోజ్, సంయుక్త కార్యదర్శి పింజరి శివ, కార్యవర్గ సభ్యులు మహేందర్, రాజేందర్, సభ్యులు తేలు కంటి గంగాధర్, 20 వార్డు కౌన్సిలర్ మసూల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు, తరలింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి


**•అపరెల్ పార్క్, గోదాముల్లో ధాన్యానికి అనుగుణంగా హమాలీల సంఖ్యను పెంచాలి**

**•జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**•ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష**

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 04:**



జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు, తరలింపుపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లు, అన్ లోడింగ్, వాహనాలు, ఇతర అంశాలపై పౌర సరఫరాల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, సహకార శాఖ, మెప్మా, రవాణా శాఖ, వ్యవసాయ శాఖ, తదితర శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి గురువారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, హమాలీల సంఖ్య, గన్ని సంచులు, ఇప్పటివరకు ఎన్ని కొనుగోలు కేంద్రాలు మూసి వేశారు.. తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అపరెల్ పార్క్, గోదాముల్లో ధాన్యానికి అనుగుణంగా హమాలీల సంఖ్యను పెంచాలని సూచించారు. కొనుగోళ్ల ప్రక్రియలో వేగం పెంచాలని ఆదేశించారు. కొనుగోళ్లు తుది దశకు చేరిన కేంద్రాల నుంచి హమాలీలు, వాహనాలను ఇతర కేంద్రాలకు తరలించాలని సూచించారు. ధాన్యానికి అనుగుణంగా ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చాలని ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు, తరలింపు, అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతంగా చేయాలని, అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

# తక్షణ సహాయం కింద 5000 50 కిలోల బియ్యం నిత్యవసర వస్తువులు పంపిణి

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 04 :**



ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లిలోని మహమ్మద్ అయూబ్ ఇల్లు గత రెండు రోజుల క్రితం కరెంటు షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధమైంది. వారి యొక్క నిత్యవసర వస్తువులు బట్టలు వివిధ రకాల సామాగ్రి పూర్తిగా ఖాళీ బూడిదయింది. దీన్ని చూసి చలించిపోయిన బండ లింగంపల్లి సర్పంచ్ బాలరాజు నర్సా గౌడ్ వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించి, అలాగే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని ఆ కుటుంబానికి ధైర్యాన్ని నింపి అలాగే మండల తాసిల్దార్ సుజాత దృష్టికి తీసుకుపోగానే మేడం జిపిఓ ఆర్ఐ లను పంపించి సంబంధిత సమాచారాన్ని త్వరగాతీగా జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ కు వివరించి తక్షణ సహాయం కింద గురువారం 5000/- 50 కిలోల బియ్యం నిత్యవసర వస్తువులు అందించేలా కృషిచేసిన ఎమ్మార్వో సుజాత కు బండ లింగంపల్లి సర్పంచ్ బాలరాజ్ నర్సాగౌడ్ కు హమ్మద్ అయూబ్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో బండ లింగంపల్లి పాలకవర్గం గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఇచ్చిన హామీలు నెరవేర్చని సీఎం చంద్రబాబు తీరుపై వైఎస్ఆర్సిపి శ్రేణులు ప్లే కార్డ్స్ తో నిరసన.



**నెల్లూరు, జూన్ 4, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
టిడిపి పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు ను వెన్నుపోటు పొడిచి రాజకీయాల్లో అధికారంలోకి వచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ప్రజలకు మాట ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ఆయన తీరుపై సత్యవేడు పట్టణంలో వైయస్సార్ విగ్రహం వద్ద రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఏవీఎం బాలాజీ రెడ్డి ,మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి లా ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా ప్లే కార్డ్స్ చేతబట్టి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు నిరసనలు తెలిపారు.
ఈ సందర్భంగా బాలాజీ రెడ్డి ,సుశీల్ కుమార్ రెడ్డి ఇరువురు మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు కల్లబొల్లి మాటలు చెప్పి సీఎం అవుతూ వస్తున్నారని అధికారంలో వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు ఏవి నెరవేర్చిన దాతలు లేవంటూ మామకు వెన్నుపోటు పొడిచి రాజకీయాల్లో సీఎం గా వచ్చారని నాయకులు ఇరువురు ధ్వజమెత్తారు.
ప్రభుత్వం అధికారంలో వచ్చిన రెండు సంవత్సరాలు అవుతున్న ప్రతినెల మహిళలకు 1500 నెలకి ఇస్తామని చెప్పిన హామీ ఏమైంది అంటూ, వాలంటరీ వ్యవస్థను బలోపేతం చేస్తామని 5000 నుండి 10,000 వేల రూపాయలు ఇస్తామంటూ వాలంటీలకు హామీ ఇచ్చారు. ఆ హామీ ఏమైంది అంటూ అలాగే రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థని నిర్వీర్యం చేశారంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మరో మూడు నెలల్లో స్థానిక ఎన్నికలు రానున్న నేపథ్యంలో మరో మారు ప్రజలను మోసం చేసేందుకు వివిధ పెన్షన్లు ఇస్తామని మాయమాటలు చెప్పి ఓట్లు దండుకునేందుకు పెదబాబు చిన్నబాబు సిద్ధమవుతున్నారని వైసిపి నాయకులు ఏ వి ఎం బాలాజీ రెడ్డి సుశీల్ కుమార్ రెడ్డి వారు ఇరువురు వాపోయారు.
ఈ కార్యక్రమంలో.... వైఎస్ఆర్సిపి నాయకులు బెల్ట్ రమేష్ ,ఎంపీ రవి ,మస్తానీ బేగం ,కృష్ణయ్య ,మహేష్ ,మనీ, పలని ,రాహుల్, ఇస్మాయిల్ ,ఆనంద్ ,సుధాకర్, భాస్కర్ బాలాజీ, లెక్చరర్ పలని, వెంకటేష్ జానకి రామ్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, ఆనంద్ రెడ్డి, పునీత్ కుమార్ రెడ్డి,కొండ స్వామి, బాలాజీ శేఖర్ ,రామన్న, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలు సూపర్ ఫ్లాప్,బడ్జెట్లు దాటినా అమలుఎది?: మాజీ ఎమ్మెల్యే ప్రశ్న

- జగనన్న హయాంలో ఆరు నెలలకోసారి కొత్త పెన్షన్లు కూటమి పాలనలో ఉన్నవి పీకేస్తున్నారు.
- యూరియా దొరకక బ్లాక్ మార్కెట్లో రైతుల అవస్థలు మెగా డీఎస్సీ జీవోలతో నిరుద్యోగుల అయోమయం.



**నెల్లూరు, జూన్ 4, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
గడిచిన రెండేళ్ల కాలంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, ప్రజలను నిలువునా వెన్నుపోటు పొడిచిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు కాకాని. గోవర్ధన్ రెడ్డి సూచనల ప్రకారం.. నాయుడుపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి వెన్నుపోటుకు రెండేళ్లు భారీ నిరసన కార్యక్రమం గురువారం చేపట్టారు.
ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ, ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని నమ్మబలికిన చంద్రబాబు, అధికారంలోకి వచ్చాక వాటిని నెరవేర్చడంలో 1% కూడా విజయం సాధించలేకపోయారని మండిపడ్డారు. ప్రజలకు ముఖంచూపించడానికే భయపడాల్సిన చంద్రబాబు.. కనీస బాధ బహిరంగ సభలు పెడుతూ, 'సూపర్ సిక్స్.. సూపర్ హిట్' అంటూ మహానాడులో ప్రకటించుకోవడం ఆయనకే చెల్లిందని ఎద్దేవా చేశారు. ఇప్పటికే మూడు బడ్జెట్లు దాటిపోయాయని, మిగిలిన రెండు విడతల్లోనూ ఆ పథకాలు ఇచ్చే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదన్నారు. ఉచిత సిలిండర్ల విషయంలోనూ రకరకాలుగా మాట మారుస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు.

**రైతులు, నిరుద్యోగులపై తీవ్ర నిర్లక్ష్యం:**
గత వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి 6 నెలలకు ఒకసారి కొత్త పింఛన్లు మంజూరు చేస్తూ పేదలను ఆదుకునే వారని, కానీ ఈ కూటమి ప్రభుత్వం కొత్త పెన్షన్ ఒక్కటి కూడా ఇవ్వకపోగా.. ఉన్న వాటిని కూడా పీకేస్తూ పేదల పొట్ట కొడుతోందని సంజీవయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు బ్లాక్ మార్కెట్లో కొనుగోలు చేస్తూ అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మెగా డీఎస్సీ పేరుతో తప్పుడు జీవోలు జారీ చేస్తూ, వాటిని కప్పిపుచ్చుకోవడానికి మరికొన్ని జీవోలు ఇస్తూ నిరుద్యోగులను అయోమయంలోకి నెట్టేసి ప్రభుత్వం నవ్వులపాలవుతోందని దుయ్యబట్టారు. జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేవని, రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందడంతో రైతులు సంతోషంగా ఉండేవారని గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు ఇచ్చిన అబద్ధపు హామీల బాండ్ పేపర్లు, కాగితాలు చలిమంటలు వేసుకోవడానికి తప్ప దేనికీ పనికిరావని ప్రజలకు అర్థమైందని, అందుకే ఈ వెన్నుపోటు పాలనపై తాము నిరసనలు తెలుపుతున్నామని స్పష్టం చేశారు.
ఈ నిరసన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయుడుపేట మండలాధ్యక్షులు ఒట్టూరు కిశోర్ యాదవ్, మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ కటకం దీపిక, ఎంపీపీ ధనలక్ష్మి, ఓజిలి మండల కన్వీనర్ పాదార్తి హరినాథ్ రెడ్డి, కట్ట భవాని శంకర్ రెడ్డి, స్టేట్ కల్చరల్ వింగ్ సెక్రెటరీ కటకం జయరామయ్య, మహిళా నాయకురాలు ఈద రత్నశ్రీ, నాగిరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే మాజీ కౌన్సిలర్లు పాలేటి నాగార్జున, షేక్ షబీర్ భాష, కావేరి పాకం అశోక్, భవన్, పేర్నాటి రాహుల్, మెస్ భాస్కర్ రెడ్డి, పేట చంద్రారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, వాకాటి సోమశేఖర్, హరి రెడ్డి, కాటం రెడ్డి విష్ణు రెడ్డి, కొత్రమంగళం తేజ రెడ్డి, సోషల్ మీడియా నారాయణరెడ్డి మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసనను విజయవంతం చేశారు.

## ఎం.ఏ తెలుగు కోర్సులో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న




**ఎల్కతుర్తి మే 4,(జనసముద్రం)**
సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వరంగల్ ప్రాంగణంలోని జానపద గిరిజన విజ్ఞానపీఠంలో రెగ్యులర్ ఎం.ఏ తెలుగు కోర్సులో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం పలు పీజీ కోర్సులకు సంబంధించిన ప్రవేశాల నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో భాగంగా వరంగల్ ప్రాంగణంలోని జానపద గిరిజన విజ్ఞానపీఠంలో 20262027 విద్యాసంవత్సరానికి ఎం.ఏ తెలుగు కోర్సులో ప్రవేశం పొందదలచినఆసక్తిగలఅభ్యర్థులుతెలుగువిశ్వవిద్యాలయం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.
వివరాలకు WWW.teluguuniversity.ac.in, WWW.pstucet.org వెబ్‌సైట్లను సందర్శించాలని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను 2026 జూన్ 24లోగా సాధారణ రుసుముతో, జూన్ 30 వరకు ఆలస్య రుసుముతో సమర్పించాలని పేర్కొన్నారు.
మరిన్నివివరాలకోసం9989417299, 9989139136, 7989385451 సెల్ నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## యువత జీవితాలను నాశనం చేసుకోవద్దు: గంజాయిపై సూళ్ళూరుపేట సీఐ ఎం. మురళీకృష్ణ కఠిన హెచ్చరిక



**నెల్లూరు, జూన్ 4, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఉన్న తిరుపతి జిల్లాను 'గంజాయి రహిత జిల్లా'గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ దిశానిర్దేశంలో, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు పర్యవేక్షణలో పోలీసు యంత్రాంగం ఉక్కుపాదం మోపుతోంది. తాజాగా సూళ్ళూరుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. మురళీకృష్ణ తన కార్యాలయంలో మాట్లాడుతూ, గంజాయి వినియోగం మరియు అసాంఘిక కార్యకలాపాలపై తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.
ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, "సూళ్ళూరుపేట లేదా తడ మండలాల పరిధిలో ఎవరైనా గంజాయికి అలవాటు పడితే కఠిన చర్యలు తప్పవు. ఇప్పటికే మేము చేపట్టిన తనిఖీల్లో వైద్య పరీక్షల ( ఎన్ డి పి ఎస్‌కిట్స్)ద్వారా వినియోగదారులను గుర్తిస్తున్నాము. ఈ తనిఖీల్లో దొరికిన వారిపై చట్టపరంగా కఠినమైన కేసులు నమోదు చేస్తాం" అని స్పష్టం చేశారు.
పరిశ్రమలు అధికంగా ఉన్న మన ప్రాంతంలో యువతకు ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, అటువంటి పరిస్థితుల్లో గంజాయి జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆయన హితవు పలికారు. "మీరు హాయిగా ఉద్యోగాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకోండి, గంజాయి కేసుల్లో చిక్కుకుని జైలు పాలై భవిష్యత్తును వృథా చేసుకోవద్దు" అని సూచించారు.
మన ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు ఉందని గుర్తు చేస్తూ, "ప్రపంచం మన వైపు చూస్తోంది. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం మరియు పవిత్ర చెంగాళమ్మ ఆలయం ఉన్న ప్రాంతంలో మనం ఎంతో బాధ్యతగా ఉండాలి. గంజాయి గురించి ఎక్కడ ఏ చిన్న సమాచారం తెలిసినా నాకు నేరుగా తెలియజేయండి. మీ వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతాము" అని హామీ ఇచ్చారు. పట్టణంలో చోరీలు, గొడవలకు తావులేకుండా శాంతియుత వాతావరణాన్ని కాపాడటంలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సీఐ మురళీకృష్ణ కోరారు.


## పంట అవశేషాల కాల్చివేతపై సంపూర్ణ నిషేధం ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్



**ఎల్కతుర్తి, జూన్ 4(జనసముద్రం)**
హనుమకొండ జిల్లా వ్యాప్తంగా పంట అవశేషాల కాల్చివేతను తక్షణమే నిషేధిస్తూ జిల్లా కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ చాహత్ బాజ్‌పాయ్ ఉత్తర్వులు జారీ చేశారు.పంట అవశేషాలను తగులబెట్టడం వల్ల వాయు కాలుష్యం పెరగడంతో పాటు నేల సారవంతత తగ్గిపోవడం, ప్రజారోగ్యం ప్రమాదంలో పడటం వంటి తీవ్ర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని ఆమె పేర్కొన్నారు.
వ్యవసాయ పంటల కోత అనంతరం పొలాల్లో మిగిలిపోయే అవశేషాలను కాల్చడం వల్ల హానికర వాయువులు వెలువడి వాతావరణ కాలుష్యం పెరగడమే కాకుండా, ప్రజల ఆరోగ్యం, రహదారి భద్రత, పర్యావరణ సమతుల్యతపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు.అదేవిధంగా భూమిలోని సేంద్రియ పదార్థాలు, ఉపయోగకరమైన సూక్ష్మజీవులు నశించి భూసారం క్షీణిస్తుందని పేర్కొన్నారు.ప్రజా భద్రత, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (BNSS)-2023 సెక్షన్ 163 కింద జిల్లాలోని అన్ని గ్రామాలు, వ్యవసాయ భూములు, పొలాల్లో పంట అవశేషాల కాల్చివేతను తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు నిషేధిస్తున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (BNS)-2023 సెక్షన్ 223 ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉల్లంఘనల వల్ల ప్రజలకు ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు లేదా ప్రాణాపాయం కలిగితే జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు.జిల్లాలోని తహశీల్దార్లు, ఎంపీడీఓలు, వ్యవసాయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పోలీస్ అధికారులు గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పంట కోతల సమయంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.
వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, కాలుష్య నియంత్రణ శాఖలు సమన్వయంతో పనిచేసి ఉత్తర్వులను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు.పంట అవశేషాలను కాల్చడం అంటే భూమాతను, పర్యావరణాన్ని, మన భవిష్యత్తును కాల్చినట్టే. రైతులు ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి" అని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ పిలుపునిచ్చారు.

## నేడు పోతులు రాజుల ఆధ్వర్యంలో గావుతో జాతర ముగింపు.

-ఆధ్యాత్మిక శోభతో వెలుగొందిన జాతర మహోత్సవాలు.
-కనీవినీ ఏరగనీ రీతిలో...కుందుర్పమ్మ జాతర.
-భక్తిశ్రద్ధలతో బోణాలును ఊరేగింపు ప్రదర్శన.






**కుందుర్పి జూన్ 4 జన సముద్రం న్యూస్ :**
గ్రామ చరిత్రలో ఆ గ్రామ దేవత కుందుర్పమ్మ జాతర మహోత్సవాలును ఇంతవరకు కనీవినిఏరగనీ రీతిలో గ్రామస్తులు నిర్వహించడం విశేషంగా చెప్పవచ్చు. బుధవారం మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక కుందుర్పమ్మ జాతర మహోత్సవాలు ఈనెల 1నుంచి4వరకు కొనసాగు తున్నాయి. అందులో భాగంగా మూడవ రోజు సాయంత్రం 5గంటల సమయంలో మహిళలు బోణాలు,జోతులును తలపై చేతబూని, స్థానిక యస్ సి కాలనీలో నుంచి గ్రామ., పురవీధుల గుండా ఊరాలు, తప్పెట్లు మెదుతో ఆలయం వరకు ర్యాలీ ప్రదర్శన కొనసాగింది. దింతొ గ్రామ విదులులో భక్తులసందడి వాతావరణం నెలకొంది. తద్వార గ్రామంలో ఆద్యాత్మిక శోభతో వెలుగొందిన జాతర మహోత్సవాలు నిలిచింది. మహిళలు దేవతకు ఆలయం చుట్టూ మూడు ప్రదక్షణలును చేసి బోనాలు,జోతులును సమర్పించారు. కళ్యాణదుర్గం టిడిపి నాయకులు, దేవినేని ధర్మతేజ, టీడీపీ కార్యకర్తలు ఆహ్వానం మేరకు,ఆలయంను సందర్శించి,అమ్మకు ప్రత్యేక పూజలు చేసి చల్లగా దీవించాలని అనుగ్రహం పొందారు. ఆయనకు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.గురువారం సాయంత్రం 5గంటల సమయంలో పాతప్ప గుడి వద్ద పోతులు రాజులు ఆధ్వర్యంలో గావు కార్యక్రమం తో జాతర ముగిస్తుంది.
ఈ జాతర సందర్భంగా గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో విందు భోజనం ఏర్పాటు చేశారు.
ఈక్రమంలో నే ఈ విందుభోజనంను భుజించడానికి ప్రజలు బంధువులు స్నేహితులు తండోపతండాలుగా తరలివచ్చారు. గ్రామంలో ఏటుచూసిన జనసమూహం వాహనాలు కారులుతో రాకపోకలును చూసి చూపరులు అవాక్కయ్యారు. అసలే కరువు, రైతులుకు పంటలు పండలేదు,కానీ కరువును సైతం అధిగమించి గ్రామస్తులు ప్రతిష్టాత్మకంగా తీసుకుని జాతరను వైభవంగా నిర్వహించడం చాలా గర్వంగా ఉందన్నారు. ఈఏడాది జాతరలో ఓక కుటుంబంకు రూ,10,20,000లుదాకా, మరికొందరు రూ,ఒక లక్షనుంచి,ఇరవై వేలుకు విందుభోజనంకు వేల సంఖ్యలో జీవాలుకు మెత్తం రూ, పదహైదు కోట్ల వెచ్చించినట్టు బహిరంగంగా చర్చించు ప్రజలు కుంటున్నారు.
పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## ఖరీఫ్‌లో నాణ్యమైన విత్తనాలే కొనుగోలు చేయాలి



**తూర్పుగోదావరి/సీతానగరం/జూన్ 04/జనసముద్రం న్యూస్ :**
ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులు నాణ్యమైన, ధృవీకరించబడిన వరి మరియు ఇతర పంటల విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని సీతానగరం మండల వ్యవసాయాధికారి ఏ. గౌరీదేవి ఒక ప్రకటనలో సూచించారు. ప్రభుత్వం అనుమతించిన డీలర్లు, సహకార సంఘాల నుంచే విత్తనాలు కొనాలని, కొనుగోలు చేసిన ప్రతిదానికి తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. విత్తన ప్యాకెట్లపై లాట్ నంబర్, మొలక శాతం, గడువు తేదీలను పరిశీలించాలని, విత్తే ముందు ఇంటి వద్దనే మొలక పరీక్ష చేసుకోవాలని కోరారు. నకిలీ విత్తనాల సమాచారం ఉంటే వెంటనే వ్యవసాయ శాఖకు తెలపాలని కోరారు. సాగు పద్ధతులు, సాంకేతిక సూచనల కోసం సమీప రైతు సేవా కేంద్రం లేదా విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లను సంప్రదించవచ్చని వ్యవసాయాధికారి తెలిపారు.

## గెద్దల మిట్టలు నేత్ర వైద్య శిబిరం ఎం వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**నెల్లూరు, జూన్ 4, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
ఉమ్మడి నెల్లూరు జిల్లా వాకాడు మండలం ఎర్రగడ్డ పల్లి పంచాయతీ పరిధిలోని గద్దల మిట్ట గిరిజన కాలనీ అంగన్వాడీ కేంద్రంలో గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరం జరిగింది.
కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎం వి రావు ఫౌండేషన్ సౌజన్యంతో బాలిరెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కంటి వైద్య నిధులు జి వి వి రమణ నేతృత్వంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి శిబిరానికి హాజరైన రోగులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.
ఈ వైద్య శిబిరానికి హాజరైన కంటి సమస్యలతో బాధపడే వారికి కంటిలో శుక్లాలు ఉన్న వారిని గుర్తించి వారిని నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు జి వి రమణ తెలిపారు.
కోట మండలం చందోడు గ్రామానికి చెందిన ఎం.వి. రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ ఈ శిబిరం నిర్వహణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఈ శిబిరానికి హాజరైన రోగులకు ఉచితంగా త్రాగునీరు పండ్లు పౌష్టికాహారం అందజేశారు.
శిబిరానికి హాజరైన రోగులందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బాలుడి పాలెం పిహెచ్.సి వైద్యాధికారి ఈ శిబిరాన్ని పర్యవేక్షించారు
ఈ కార్యక్రమంలో ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం. విజయలక్ష్మి, ఆప్తాలమిక్ సీనియర్ వైద్యాధికారి జి.వి వి. రమణ, ఏఎన్ఎం నాగమణి ఆశా వాలంటరీ సుధా అంగనవాడి సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# మోడల్ ఘాట్‌గా మునికూడలి: జూన్ 24న డిప్యూటీ సీఎం పర్యటనకు ఏర్పాట్లు చేయండి: కలెక్టర్ కీర్తి చేకూరి

**తూర్పుగోదావరి/సీతానగరం/జూన్ 04/జనసముద్రం న్యూస్:**
2027 గోదావరి పుష్కరాల నేపథ్యంలో సీతానగరం మండలం మునికూడలిలోని దేవన్ష్ ఘాట్‌ను మోడల్ గ్రామీణ పుష్కర ఘాట్‌గా అభివృద్ధి చేయనున్నట్లు తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. గురువారం ఆమె జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, నాన్ కేడర్ ఎస్పీ ఏ.వి. సుబ్బరాజులతో కలిసి ఘాట్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 24న ఉప ముఖ్యమంత్రి క్షేత్రస్థాయి పరిశీలన ఉన్నందున అధికారులు సమగ్ర కార్యాచరణతో సిద్ధం కావాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న 49 మీటర్ల ఘాట్‌ను మరో 35 మీటర్లు విస్తరించి, మొత్తం 84 మీటర్లుగా అభివృద్ధి చేస్తారు. గోదావరి హారతికి ప్రత్యేక వేదిక, పిండప్రదానాలకు 5 మీటర్ల వెడల్పుతో ప్రత్యేక ఘాట్ నిర్మించడం జరుగుతుందని అన్నారు. గత పుష్కరాల్లో ఒకే రోజు 50 వేల మంది రాగా, ఈసారి రోజుకు 80 వేల మంది వచ్చే అవకాశం ఉంది. అందుకు తగ్గట్లుగా 200 ఆర్టీసీ బస్సులు, పార్కింగ్, వన్‌వే ట్రాఫిక్, తాగునీరు, 100 మరుగుదొడ్లు, అన్నదాన కేంద్రాలు ఏర్పాటు చేయాలని, 13 ఘాట్ల పరిధిలో 400 మంది పారిశుధ్య సిబ్బందిని నియమించడం. కాటవరం, ముగ్గళ్ళ నుంచి ప్రత్యేక



విద్యుత్ ఫీడర్ లైన్లు ఏర్పాటు చేసేలా, నదిలో భద్రత కోసం 20 పడవలు, 2 పెట్రోలింగ్ బోట్లు, ఫ్లోటింగ్ జెట్టి, బోట్ అంబులెన్స్, కాకినాడ నుంచి ప్రత్యేక స్విమ్మర్లను అందుబాటులో ఉంచేలా, సిసి కెమెరాలు, బారికేడ్లు, 2 ఫైర్ ఇంజన్లు, 2 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, మునికూడలి చారిత్రక విశిష్టతపై డాక్యుమెంటరీ, పుస్తకాలను రూపొందించి సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని, ఈ పనులన్నింటిపై జూన్ 10న మరోసారి క్షేత్రస్థాయి సమీక్ష నిర్వహించి, అన్ని శాఖలు సమగ్ర నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆర్. శివరాముడు, పుష్కర్ స్పెషల్ అధికారి మహేశ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు గురించి మాట్లాడే అర్హత వైసీపీ పార్టీ నేతలకు లేదు : మండల టీడీపీ అధ్యక్షులు గోళ్ళ సురేష్ యాదవ్



**జనసముద్రంన్యూస్,కారంపూడి, పల్నాడు జిల్లా, జూన్ 4 ;**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వైసీపీ నేతలు వెన్నుపోటు దినం పేరుతో నిరసన చేయడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని మండల టీడీపీ అధ్యక్షులు గోళ్ళ సురేష్ యాదవ్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి పంగులూరు అంజయ్య అన్నారు. గురువారం కారంపూడి పట్టణం లోని బంగ్లా నందు జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మద్యపాన నిషేధం పేరుతో మహిళలను మోసం చేసి నకిలీ మద్యం తో వాళ్ళ పుస్తెలు తెంచిన, వెన్నుపోటు పొడిచిన వ్యక్తి జగన్మోహన్రెడ్డి కాదా అని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో యువత కు వెన్నుపోటు పొడిచిన చరిత్ర వైసీపీ ప్రభుత్వం ది కాదా అని ప్రశ్నించారు. సొంత తల్లికి, సొంత చెల్లికి వెన్నుపోటు పొడిచిన నీచ చరిత్ర మీ జగన్మోహన్ రెడ్డి ది కాదా అని ప్రశ్నించారు. మాచర్ల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే



పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమ మద్యం,అక్రమ గ్రానైట్,అక్రమ మైనింగ్ ,అక్రమ భూ దందాలతో నియోజకవర్గ ప్రజలకు వెన్నుపోటు పొడిచిన మాట నిజం కాదా అని ప్రశ్నించారు.వెన్నుపోటు గురించి మాట్లాడే అర్హత వైసీపీ నేతలకు లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు చప్పిడి రాము,బొమ్మిన శేషగిరి,తండా మస్తాన్ జాని, కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ,దొడ్డా వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



**మొగల్తూరు జూన్ 4 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**
పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం రామన్నపాలెం గ్రామంలో గల శ్రీ శిరిడి సాయిబాబా ఆలయం నందు గురువారం ఉదయం ఆలయ అర్చకులు వాడపల్లి భాస్కర మూర్తి వారి కుమారుడు వాడపల్లి పవన్ బాబా వారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆన్లైన్ నిర్వహించిన కమిటీ ఆధ్వర్యంలో సాయిబాబా వారికి సామూహిక హారతి కార్యక్రమాన్ని జరిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భక్తులకు అన్న సంతర్పణ నిర్వహించారు. గ్రామం నలుమూలల నుండి సుమారుగా 500 మంది భక్తులు అన్న ప్రసాదమును స్వీకరించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ కమిటీ సభ్యులు నిర్వహించారు.

# రాయితీపై వేరుశనగ విత్తనాలకు రైతు సేవ కేంద్రంలో రైతుల పేర్లు నమోదుదరఖాస్తు



**జనసముద్రం న్యూస్ 04/06/2026**
ఆమడగూరు మండలంలో అగ్రికల్చర్ రైతులు కు సంబంధించి వేరుశనగ సబ్సిడీ విత్తనాలు కాయలకు రైతు సేవ కేంద్రంలో పట్టాదారు పాస్ బుక్ ఆధార్ కార్డు రెండు పేర్లు నమోదు చేసుకోవాలి అని ఏమో వెంకటరమణాచారి తెలియజేస్తూ శుక్రవారం నుంచి రైతు సేవ కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు, k-6 , TCGS 1812 రకాల వేరుశనగ విత్తన కాయలు 30 కేజీల ఒక బస్తా ధర 3060 రూపాయలు ఉండగా 40% రాయితీ పోను 1836 రూపాయలు రైతులు చెల్లించవలసి ఉంటుంది, k 1812 రకం వేరుశనగ విత్తన కాయలు 30 కేజీల ఒక బస్తా ధర 2850 రూపాయలు ఉండగా 40 శాతం సబ్సిడీ పోను 1710 రూపాయలు రైతు చెల్లించాల్సి ఉంటుంది ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోగలరు , మరిన్ని వివరాల కొరకు రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించగలరు

గమనిక: రైతులు రైతు సేవ కేంద్రానికి వచ్చేటప్పుడు తప్పనిసరిగా పొలం పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ఫోను నంబరు తీసుకు రాగలరని మనవి

**ఇట్లు**
**మండల వ్యవసాయ అధికారి**
**అమడగూరు**

# యువత కీలక భాగస్వామ్యం ద్వారానే దేశాభివృద్ధి సాధ్యం : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య

**జనసముద్రంన్యూస్,వపల్నాడు జిల్లా, కోటప్పకొండ, జూన్ 4;**
అఖిల భారత యువజన సమాఖ్యలో న (ఏఐవైఎఫ్) రాష్ట్రస్థాయి యువజన విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు కోటప్పకొండ లోని షిరిడి సాయి కళ్యాణ మండపంలో జూన్ 1 నుండి 5వ తేదీ వరకు జరుగుతున్న సందర్భంగా నాలుగవ రోజు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించిన రాష్ట్ర సిపిఐ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ.. దేశాభివృద్ధిలో యువత కీలక భాగస్వామ్యంగా ఉండటం ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని దేశంలోని యువతను సన్మార్గంలో నడిపించి మత్తు పానీయాలు గంజాయి గుట్కా వంటి మత్తు పదార్థాల బారిన పడకుండా దేశ భక్తిని పెంపొందించుటకు దేశంలో యువత అభివృద్ధి మార్గంలో పయనించుటకు కోటప్పకొండ లో జరుగుతున్న శిక్షణ తరగతులు యువతకు మేలు చేస్తాయని ఆ స్థాయిలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రొఫెసర్లను లెక్చరర్లను ఆహ్వానించి క్లాసులు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ముఖ్యంగా ఈ తరగతులలో కులం మతం ప్రాంతం వైవిధ్యాలు లేకుండా దేశంలో కుల వ్యవస్థ ఎప్పుడు వచ్చింది భూమి పుట్టుక మానవుడి పుట్టుక ఇవన్నీ కూడా ఈ క్లాసులలో లెక్చరర్లు సంపూర్ణంగా అర్థమయ్యే భాషలో వివరిస్తారని అన్నారు. ఈ తరగతులలో ఈ ఐదు రోజులు క్లాసులను విన్న విద్యార్థులు యువత మీ ప్రాంతాలకు వెళ్లి యువకులను సమీకరించి మీ జిల్లా నాయకత్వం ఆలోచించుకొని మీ ప్రాంతాలలో క్లాసులు నిర్వహించాలని ఆయన అన్నారు. దేశంలో, కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం కులాలు మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టి విభజించు పాలించు అనే రీతిలో పరిపాలిస్తున్నారని దీనికి మారణ హోమానికి కూడా వారు వెనుకాడడం లేదని ప్రజలందరూ దీనిని గమనించాలని అన్నారు. 12 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజలపై అధిక ధరల భారాలు విపరీతంగా మోపిందని ఈ ధరాభారాలు మోయలేక ప్రజల అల్లాడిపోతున్నారని ఆయన విమర్శించారు. అధికారంలోకి వచ్చే ముందు ఒక మాట వచ్చిన తర్వాత ఒక మాట వీరు అధికారంలోకి వచ్చే ముందు ఎలాంటి ధరలు పెరగవని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా అన్ని ధరలు పెరిగాయని, మేము అధికారంలోకి వస్తే ధరలు మొత్తం తగ్గిస్తామని వారు చెప్పారని, కానీ దేశంలో సామాన్య



మానవుడు వాడుకునే నిత్యవసర సరుకుల ధరలు మొదలుకొని పెట్రోల్, డీజిల్, గ్యాస్ లాంటి తదితర సరుకుల ఆయిల్ రేట్లు 2014 నుండి 2026 వరకు సుమారుగా ఐదు రెట్లు ధరలు పెరిగాయని దీనికి కేంద్ర ప్రభుత్వమే కారణమని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా నెరవేర్చుటలో విఫలమైందని ఆయన అన్నారు. బిజెపి బాటలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నడుస్తున్నారని జగన్ మోహన్ రెడ్డి నేనేమీ తగ్గనని మోడీకి పెద్ద కొడుకుని నేనే అని ఆయన నిరూపించుకుంటున్నారని అన్నారు.
కేంద్రం ఎలాంటి ప్రజా వ్యతిరేక చట్టాలు పెట్టినప్పటికిని టిడిపి, జనసేన, వైఎస్సార్సీపీ పార్టీలు పోటీపడి మద్దతు తెలియజేస్తున్నాయని కార్మికులకు, రైతులకు వ్యతిరేకంగా బిజెపి చట్టాలు తెస్తుంటే కనీసం పార్లమెంట్లో నిరసన తెలియజేయ లేని పరిస్థితిలో వారు ఉన్నారని ఆయన అన్నారు. దేశంలోని సహజ వనరులను ఫ్యాక్టరీలను కంపెనీలను ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అంబానీ ఆదానీలకు దోచి పెడుతున్నారని ఆయన అన్నారు. దేశం గతంలో అనేకమంది ప్రధానులు పరిపాలించినప్పటికీని 57 లక్షల కోట్ల రూపాయలు ఇతర దేశాలకు అప్పు పడ్డామని నరేంద్ర మోడీ 12 సంవత్సరాలు కాలంలో 247 లక్షల కోట్ల రూపాయలు దేశం అప్పుల పాలు అయిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామన్నారని ప్రజలు దీనిని గమనించి 248 సీట్లకి పరిమితం చేశారని అన్నారు. ప్రజాస్వామ్యం రాజ్యాంగం అపహాస్యం పాలైతోందని ఇతర దేశాల సైతం భారతదేశంలో ని నియంతృత్తో పోకడల పై చర్చించుకుంటున్నారని అన్నారు. ఎన్నికల వ్యవస్థలో తీవ్రమైన మార్పులు రావాలని దేశంలో ఎన్నికల వ్యవస్థ దేశ అధ్యక్షుడు ఎన్నిక సుప్రీంకోర్టు న్యాయమూర్తిఎన్నికకేంద్రం చేతుల్లో కీలుబొమ్మలాగా మారిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఈ దేశంలో తామేఎంతకాలమైనా అధికారంలో కొనసాగుతామని బిజెపి అహంకారంతో వామపక్షాలను తుడిచిపెడతామని మైనార్టీ ప్రజలను తరిమివేస్తామని అనేక అహంకారపూరిత మాటలు బిజెపి నేతలు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. ఈనేపద్యంలో దేశంలో యువత నడుం బిగించి ఎన్నికల వ్యవస్థలో మార్పు కొరకు ప్రజాస్వామ్యం మనుగడ సాగించుట కొరకు రాజ్యాంగాన్ని కాపాడుకొనుటకు దేశంలో మరో స్వాతంత్ర పోరాటానికి యువత సమాయత్తం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంకా ఈ క్లాసులలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు, కామ్రేడ్ అక్కినేని వనజ, స్థానిక(నర్సరావుపేట నియోజకవర్గ) శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తదితరులు మాట్లాడుతూ.. యువతకు ఉత్తేజ కరమైన సందేశాలు ఇచ్చారు. కార్యక్రమానికి జాతీయ అధ్యక్షులు కామ్రేడ్ రోషన్ కుమార్ సింహా, యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు యుగంధర్, సంతోష్ కుమార్, షేక్ సుభాని లు సమావేశాన్ని నిర్వహించగా ఇంకా ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ ఆఫీస్ బేరర్స్ బాబి, శ్రీనివాసులు, ప్రభాకర్, నాగరాముడు తదితరులు పాల్గొన్నారు. క్లాసులను ప్రొఫెసర్ రాజశేఖర్ ప్రొఫెసర్ రమణ క్లాసులు బోధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వై. చెంచయ్య, ప్రముఖ న్యాయవాది సిజే ప్రతాప్ జిల్లా ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు పెంచలయ్య, పిచ్చయ్య నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు, అధ్యక్ష కార్యదర్శులు మహంకాళి సుబ్బారావు, షేక్ సుభాని, తాళ్లూరు బాబురావు, నిర్మల, బూదాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ వైఫల్యానికి “వెన్నుపోటుకి రెండేళ్లు“ - జక్కంపూడి రాజా

**తూర్పుగోదావరి/సీతానగరం/ జూన్ 04/ జనసముద్రం న్యూస్:**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా విమర్శించారు. వైసీపీ చేపట్టిన “వెన్నుపోటుకి రెండేళ్లు“ కార్యక్రమంలో భాగంగా గురువారం సీతానగరం బస్టాండ్ సెంటర్లలో ఆయన ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సంతకాలతో కూడిన హామీల బాండ్లు, మేనిఫెస్టో ప్రతులను వైసీపీ శ్రేణులు దగ్ధం చేశాయి.



సూపర్ సిక్స్ పేరుతో కూటమి ప్రభుత్వం మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని రాజా ధ్వజమెత్తారు. జూన్ 7 నుండి 9 వరకు గ్రామస్థాయి సమావేశాల నిర్వహణ, జూన్ 12 రాజానగరంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రిలే నిరాహార దీక్ష, రాజానగరంలో బహిరంగ సభ నిర్వహించడం. ఈ సభ ద్వారా కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించనున్నట్లు జక్కంపూడి రాజా ప్రకటించారు. అబద్ధపు హామీలతో ప్రజలను వంచించిన కూటమి ప్రభుత్వాన్ని రానున్న రోజుల్లో ప్రజలు కూకటివేళ్లతో పెకలిస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, చలమళ్ళ సుజిరాజ్, వైస్ ఎంపీపీ సత్యం మదన్ మోహన్ బాబు, పెద్దపాటి రమేష్ బాబు,కొంద్రపు ముత్యాలు, పెందుర్తి దేవదాసు,గంట శ్రీనివాస్, కరుటూరి హరిబాబు, టెంకిఉమామహేశ్వరరావు,సత్యంశ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# బాబు మోసాలపై జనాగ్రహం నిరసనగా .. ర్యాలీ , సూపర్ సిక్స్ కరపత్రాలు దగ్ధం చేసిన వైసీపీ నాయకులు!



**జనసముద్రం న్యూస్,04/06/2026**
ఆమడగూరు మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్ అభిమానులు పెద్ద ఎత్తున ర్యాలీతోబాబు వెన్నుపోటు , మోసాలపై జనగ్రహం వెలువెత్తుతుంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ తనకంటి జయప్ప ఆధ్వర్యంలో గురువారం మహా ధర్నా నిర్వహించారు. తొలిత బస్టాండ్ ప్రాంతంలో ఉన్న మహానే త వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం బాబు మోసాలపై ప్లకార్డులు ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు. ప్రజలకు వెన్నుపోటు పోడిచిన చంద్రబాబు డౌన్ డౌన్ .. నినాదాలుతో హోరెత్తించారు. అనంతరం బస్టాండ్ ప్రాంతంలో సూపర్ సిక్స్ కరపత్రాలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తనకంటి జయప్ప, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి శేషరెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి శివశంకర్ రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి భారతి రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు నాగరాజు, సురేందర్ రెడ్డి, శంకర, నక్కల రమేష్, తబ్రేజ్, ఉత్తప్ప, మీసాల నాగరాజు, బొట్టు స్వామి, ఎస్ పాల్, వెంకటరెడ్డి, దామోదర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఆదినారాయణ, సురేస్, నారాయణస్వామి, పాండురాజు, శ్రీకాంత్, నవీన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన మండల అధికారులు

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 4**
లక్కిరెడ్డి పల్లె మండలం , లక్కిరెడ్డి పల్లె గ్రామ పంచాయతీలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవం లో భాగంగా మొక్కలు నాటిన మండల అధికారులు గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.రెడ్డయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పర్యావరణ పరిరక్షణలో భాగంగా నాటినటువంటి మొక్కలను ప్రతి ఒక్కరూ సంరక్షించాలని సూచించారు, భూమి పైన పచ్చదనం ఉండడం వలన జీవరాశుల సమతుల్యత అనేటటువంటిదిసమంగాఉంటుందని తెలియజేశాడు



చెట్లు పెంచడం వలన సమయానికి వర్షాలు పడడమే కాకుండా జీవరాశులన్నింటికీ ఆహారం లభిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారిని ఉషా రాణి , పంచాయతీ కార్యదర్శి



సుబ్బారెడ్డి పంచాయతీ సిబ్బంది హరిష్ , ప్రసాద్,శానిటేషన్ వర్కర్స్ , గ్రామ ప్రజలు, బి.మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు

# నెల్లూరు నగర నియోజకవర్గం లో వైఎస్ఆర్సిపి నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి వచ్చిన ప్రజలు.

## కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను నిలువునా దగా చేసిందని మండిపడ్డ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

**నెల్లూరు, జూన్ 4, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

నెల్లూరు ఓల్డ్ చెక్ పోస్ట్ సెంటర్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి వెన్నుపోటు కు రెండేళ్ల నిరసన కార్యక్రమం గురువారం చేపట్టారు.

ఈ సందర్భంగా లికూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఏమయ్యాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు.

ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి, 50 ఏళ్లకే మహిళలకు పెన్షన్ లాంటి హామీలు.. అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను నిలువునా దగా చేసిందని ధ్వజమెత్తారు

ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ అబద్ధపు హామీలకు రెండేళ్లు పూర్తయిన సందర్భంగా పోస్టర్ ను ఆవిష్కరించారు.

అనంతరం కూటమి ప్రభుత్వం ఇచ్చిన అబద్ధపు హామీల మేనిఫెస్టోలను దహనం చేసి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నేతలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ

కూటమి ప్రభుత్వం ప్రజలకు అబద్ధపు హామీలు గుప్పించి రెండేళ్లు పూర్తయిందన్నారు.

ఎన్నికల సమయంలో ఇంటింటికి వెళ్లి..ప్రత్యేక బాండ్లుఇచ్చి..ప్రజలనుమభ్యపెట్టిచంద్రబాబునాయుడు ఓట్లు వేయించుకున్నారని ధ్వజమెత్తారు.

నేడు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రజలు ప్రశ్నిస్తుంటే.. నేను అన్ని ఇచ్చేశాను,నాకు ఇంకేమి సంబంధం లేదని చంద్రబాబు నాయుడు చెప్పడం.. ఆయన మోసపు మాటలకు నిదర్శనం అన్నారు.

ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని మహిళలను చంద్రబాబు నాయుడు మోసం చేశారని అన్నారు.

అలాగే నిరుద్యోగ భృతి..కింద నిరుద్యోగులకు



నెలకు 3000 రూపాయలు ఇస్తామని చెప్పి.. దానికి మంగళం పాడారన్నారు.

ఈ రెండు ప్రధానమైన హామీలను పూర్తి చేయకుండానే నేను సూపర్ సిక్స్ పూర్తి చేశానని చంద్రబాబు నాయుడు చెప్పడం.. ప్రజలను దగా చేయడమేనన్నారు.

అలాగే రైతులకు ఏడాదికి 20 వేల రూపాయలు అందిస్తామని చెప్పిన చంద్రబాబు,ఈరోజుటికి రైతులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు.

అలావిద్యార్థులకు సంబంధించి ఫీజు రీయింబర్స్మెంట్ కు సంబందించి ఎనిమిది క్వార్టర్స్ కు బకాయిలు పెండింగ్లో ఉంటే..కేవలం ఒకటిన్నర క్వార్టర్ మాత్రమే విడుదల చేసి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు.

ఉద్యోగులకు ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. అద్భుతమైన పిఆర్సి అందిస్తామని చెప్పి,కనీసం పిఆర్సి కమిషన్ కూడా వేయలేదని మండిపడ్డారు.

పిఆర్సి ఆలస్యమయ్యే పరిస్థితి ఉంటే ఉద్యోగులకు ఐఆర్ ఇవ్వాల్సి ఉంటుంది.. కనీసం ఉద్యోగులకు ఐఆర్ కూడా ఇవ్వకపోవడం దారుణమన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు నాలుగు డీఏలను .. పెండింగ్లో పెట్టిచంద్రబాబు నాయుడు. ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు.

ఈరోజు ఇలా అన్ని వర్గాల ప్రజలను.. చంద్రబాబు నాయుడు మోసం చేశారని ఇది దగా ప్రభుత్వం అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజలను మోసం చేసిన చంద్రబాబు నాయుడు అధికారంలో ఉండడానికి అనర్హుడని ఈరోజు




ప్రజలందరూ భావిస్తున్నారన్నారు.

కూటమి ప్రభుత్వం.. అబద్ధపు హామీలు ఇచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా .. ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అందరూ కడుపు మండి..టిడిపి మేనిఫెస్టో పత్రులను దగ్ధం చేయడం జరిగిందన్నారు.

ఇందుకు సంబంధించి ఈ నెల 12వ తారీఖున.. ప్రతి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారు.

ప్రజల పక్షాన పోరాడుతున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలపై..ఎలాంటి కేసులు పెట్టినా బెదిరేది లేదన్నారు.

ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్ళు తెరిచి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేదంటే.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

మెగా డీఎస్సీ అని..ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చి ఒక్కొక్క టీచర్ ఉద్యోగాన్ని 15 లక్షల రూపాయలకు అమ్ముకున్న..దౌర్భాగ్యపరిస్థితికూటమి ప్రభుత్వానిదని అన్నారు.

ఈరోజు మెగా డీఎస్సీ అవినీతి అక్రమాలపై వైయస్ జగన్మోహన్ రెడ్డి బాధితులకు అండగా నిలిచి ప్రత్యేక.. టీంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కష్టాల్లో ఉన్న వారికి 'కంటి వెలుగు'లా ఎమ్మెల్యే భరోసా.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**జూన్ 4 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

కంటి చూపు సమస్యలతో పాటు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ చదువును మధ్యలోనే ఆపేసిన ఒక యువతికి, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు అండగా నిలిచారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో తనదైన శైలిలో మానవత్వాన్ని చాటుకున్నారు.

గోపాలపురం మండలం, దొండపూడి గ్రామానికి చెందిన ముగ్గళ్ళ వీర వెంకట సత్యవతి చిన్నప్పటి నుంచే తీవ్రమైన కంటి సమస్యతో బాధపడుతోంది. ఒక కన్ను పూర్తిగా చూపు కోల్పోగా, మరో కన్ను కూడా మసకబారింది. తండ్రి మరణం, తల్లి కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తుండటం వంటి పరిస్థితులు సత్యవతి చదువుకు అడ్డుగా మారాయి.



మహానాడు కార్యక్రమంలో సత్యవతిని కలిసిన ఎమ్మెల్యే ఆమె సమస్యను సానుభూతితో విన్నారు. ఒక కుటుంబ సభ్యుడిగా బాధ్యత తీసుకుని, ఆమె చదువుకుఇబ్బందికలగకూడదనినిర్ణయించుకున్నారు. సత్యవతికి ధైర్యం చెబుతూ, తన సొంత జీతం నుంచి ప్రతి నెలా రూ. 4,000 చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తానని హామీ ఇచ్చారు.

ప్రభుత్వ పెన్షన్ మంజూరయ్యే వరకు ఈ ఆర్థిక భరోసా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు దొండపూడి గ్రామ నాయకులు ముత్యాల రాయుడు మరియు ఇతర ముఖ్యులు, సత్యవతి నివాసానికి వెళ్లి ఆమెకు ఆ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో ఆదుకున్న ఎమ్మెల్యేకు సత్యవతి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సేవ అంటే మాటలు చెప్పడం కాదని, ఆపదలో ఉన్నవారికి భరోసాగా నిలవడమేనని మద్దిపాటి వెంకట రాజు మరోసారి నిరూపించారని స్థానికులు కొనియాడుతున్నారు.

# చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమం విజయవంతం

**పుల్లలచెరువు, జూన్ 5 ( జన సముద్రం న్యూస్ )**

మండల కేంద్రమైన పుల్లలచెరువులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు గురువారం నాడు జరిగిన చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమం విజయవంతమైంది.యర్రగొండపాలెంశాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పిలుపుతో వైఎస్ఆర్ బొమ్మ సెంటర్ నుండి అంబేద్కర్ బొమ్మ వరకు బారి ర్యాలీ నిర్వహించిన వైసీపీ నాయకులు "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోని, బాండ్లను చింపివేసి నిరసన తెలిపారు. ప్రజా తీర్పును, ప్రజాస్వామ్య విలువలను అవమానపరిచిన



వెన్నుపోటురాజకీయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, నిజాలను ప్రజలకు తెలియజేయడానికి నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు దోమకాల వెంకటేశ్వర్లు, తాజా మాజీ సర్పంచులు ఆవుల కోటిరెడ్డి, తంగిరాల సత్తిరెడ్డి, నాయకులు కొర్లకుంట జానకి రఘు, భూమిరెడ్డి సుబ్బారెడ్డి,



కంచర్ల దినేష్, యల్లారెడ్డి శ్రీనివాసరెడ్డి, ఆవుల బ్రహ్మానంద రెడ్డి, భూమిరెడ్డి వీరారెడ్డి, వేముల వెంకటేశ్వర్లు, వేముల రవణమ్మ, వంకర బోయిన అంజి, వైసీపీనాయకులు, గ్రామ పార్టీ కమిటీ నాయకులు, మహిళలు, మండల అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# టీజీ ఎఫ్ డీసీ ఆధ్వర్యంలో కాన్కూర్ లో పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ,

**జన సముద్రం న్యూస్ ,మే4,2026**
**మంచిర్యాల జిల్లా ప్రతినిధి :**

జైపూర్ మండలంలోని కాన్కూర్ గ్రామస్తులు పర్యావరణపరిరక్షణకు పాటుపడతామని గురువారం ప్రతిజ్ఞ చేసి పలు గ్రామాలకు ఆదర్శంగా నిలిచారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ (టీజీ ఎఫ్ డీసీ ) ఆధ్వర్యంలో కాన్కూర్ గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో ఉన్న నీలగిరి ప్లాంటేషన్ లో గ్రామస్తులకు పర్యావరణ పరిరక్షణ- వన్య ప్రాణుల సంరక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు అడవుల ప్రాముఖ్యత గురించి వివరించారు.అడవులలో సంచరించే వన్య ప్రాణులకు ఎలాంటి హాని తలపెట్టవద్దని, అడవి జంతువులను వేటాడడం చట్టరీత్యా నేరమని




వివరించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాన్కూర్ గ్రామంలో ప్లాస్టిక్, ఈ-వేస్టేజ్, తడి చెత్త, పొడి చెత్త కాలుష్య నివారణకు గాను గ్రామస్తులు సహకరించాలని గ్రామ సర్పంచ్, కార్యదర్శి కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా అటవీ అభివృద్ధి సంస్థ డివిజనల్ మేనేజర్ గణేష్, ప్లాంటేషన్ మేనేజర్ లు గోగు సురేష్ కుమార్ ( మంచిర్యాల రేంజ్), జలపతి ( బెల్లంపల్లి రేంజ్ ), లక్ష్మణ్ ( కాగజ్ నగర్ రేంజ్ ), కాన్కూర్ గ్రామ సర్పంచ్ సాగరిక,గ్రామ కార్యదర్శి శ్రావణ్,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వెంకటేశం గౌడ్,ఫీల్డ్ అసిస్టెంట్ రేగుంట చందు, టీజీ ఎఫ్ డీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# మానవతా గౌరవ సలహాదారులు బెల్లం లోకనాథ్ రెడ్డి ని పరామర్శించిన మానవతా వ్యవస్థాపకులు ఎన్ రామచంద్రారెడ్డి

**రాయచోటి జనసముద్రం న్యూస్ జూన్ 4**

రాయచోటి పట్టణం ఎన్జీవో కాలనీకి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు, రాయచోటి మానవతా శాఖ గౌరవ సలహాదారులు అయినటువంటి బెల్లం లోకనాథ్ రెడ్డి ని చైర్మన్ అరమాటి శివగంగ రెడ్డి, ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, తులసి రెడ్డి,ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు బ్రహ్మానందరెడ్డి, సెక్రటరీ రమానాయుడు, కో చైర్మన్ షకీల్ కాబోయే నూతన అధ్యక్షులు నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు ఖాదర్ బాషా మాజీ అధ్యక్షులు ఖాదర్ బాషా, మానవతా సభ్యులు నాగయ్య లతో కలిసి మానవతా వ్యవస్థాపకులు పెద్దలు ఎన్ రామచంద్రారెడ్డి పరామర్శించారు. వారి ఆరోగ్య స్థితి గతులను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.



వారి ఆరోగ్యం మెరుగుపడాలని ఆకాంక్షించారు. రాయచోటి మానవతాశాఖ ఏర్పాటైనప్పటినుండి బెల్లం లోకనాథ్ రెడ్డి మానవతా సంస్థ మనుగడకు, ప్రజలకు అందించే విశిష్టమైన సేవలలు ఆయన సహకారం అమోఘం అన్నారు.

# నేడు మండలి సర్వసభ్య సమావేశం

**తూర్పుగోదావరి/ సీతానగరం/ జూన్ 04/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండలి సర్వసభ్య సమావేశం ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న అధ్యక్షతన నేడు మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో ఎం భారతి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం నందు పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొనాలని భారతి తెలిపారు.

# కూటమి ప్రభుత్వం కు ధన్యవాదాలు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, జూన్ 4 ;**

కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం మాచర్ల పట్టణంలోని కలియుగ దేవుడు వెంకటేశ్వర స్వామి సన్నిధిలో పూజ కార్యక్రమం చేయడం జరిగింది. దుష్ట పాలన పోయి రామరాజ్యం వచ్చి నేటికీ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఆంధ్రరాష్ట్రాన్ని అభివృద్ధి పథకంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడుకి,ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కి, మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కి రెండు సంవత్సరాలు పరిపాలన విజయవంతంగాపూర్తి చేసి మూడవ సంవత్సరం లోకి అడుగులేస్తునందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామని కూటమి నాయకులు, బూత్ ఇంచార్జిలు తెలియజేశారు.

# అనుపు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగు, త్రాగునీరు అందించాలి : నవులూరి శివారెడ్డి విజ్ఞప్తి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, జూన్ 4;**

అనుపు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మాచర్ల నియోజకవర్గం ప్రజలకు ముఖ్యంగా త్రాగునీరు అందించాలని, రైతుల తమ పంటలను కాపాడుకోవడానికి సాగునీటి ని కూడా అందించాలని నియోజకవర్గ ప్రజల తరపున అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నవులూరి శివారెడ్డి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి విజ్ఞప్తి చేశారు. ఈ వేసవి కాలంలో నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న మారుమూల గ్రామాలకు, గిరిజన తండా లకు కూడా త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని శివారెడ్డి కోరారు.



నవులూరి శివారెడ్డి,
అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్.

# విద్యుదాఘాతంతో ఎలక్ట్రీషియన్ దుర్మరణం



**జన సముద్రం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు జూన్ 4**

విధి నిర్వహణలో భాగంగా బోర్ మోటారుకు విద్యుత్ మరమ్మతులుచేస్తుండగాప్రమాదవశాత్తువిద్యుదాఘాతాని కి (కరెంట్ షాక్) గురియై ఎలక్ట్రీషియన్ మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన ఎమ్మిగనూరు మండలం, గార్లదిన్నె గ్రామ పరిధిలో చోటుచేసుకుంది.

పూర్తి వివరాల్లోకి వెళితే..లక్ష్మన్న36,మృతుని స్వగ్రామం గార్లదిన్నేకు చెందిన వ్యక్తి వృత్తిరీత్యా ఎలక్ట్రీషియన్. అతడు 3వ తేదీ బుధవారం నాడు పొలంలో బోరు మోటార్ కు మరమ్మతులు చేసేందుకు వెళ్లాడు. అనుకోకుండా ప్రమాదవశాత్తూ వైర్లు తగలడంతో అతడు విద్యుదాఘాతానికి గురయ్యాడు. తీవ్ర గాయాలపాలై అతడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనతో మృతుని కుటుంబంలో పెద్దదిక్కును కోల్పోవడంతో ఆ ఇంట్లో తీవ్ర విషాదం అలుముకుంది. మృతుడికి భార్య తో పాటు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పీఎండీఎస్ ద్వారా పశుసంపద అభివృద్ధి రైతులకు అవగాహన కార్యక్రమం



**రామాపురం జనసముద్రం న్యూస్ జూన్ 4**

రామాపురం మండలం సరస్వతిపల్లె గ్రామంలో గౌరవ డీపీఎం వెంకట మోహన్ మరియు మార్కెటింగ్ థీమాటిక్ లీడర్ శ్రీ విజయ్ కుమార్ పీఎండీఎస్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు సీడ్ పెల్లెటైజేషన్ (విత్తన గుళికల తయారీ) విధానం, దాని ప్రాముఖ్యత మరియు ప్రయోజనాల గురించి వివరించారు. విత్తనాలకు జీవామృతం, మట్టి మరియు ఇతర సహజ పదార్థాలతో పూత వేయడం ద్వారా మొలక శాతం పెరగడంతో పాటు మొక్కలు ఆరోగ్యంగా ఎదుగుతాయని తెలిపారు.

అనంతరం రైతు శ్రీమతి శ్యామల వ్యవసాయ క్షేత్రంలో పీఎండీఎస్ విత్తనాలను విత్తడం జరిగింది. తదనంతరం పీఎండీఎస్ మేత క్షేత్రాన్ని సందర్శించి పరిశీలించిన అధికారులు, పీఎండీఎస్ ద్వారా ఏడాది పొడవునా పశువులకు పోషక విలువలు కలిగిన నాణ్యమైన మేత అందుబాటులో ఉంటుందని, మేత కొరత సమస్యను అధిగమించవచ్చని తెలిపారు. ముఖ్యంగా ఎల్నినో వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో పశుసంపదను సంరక్షించడంలో పీఎండీఎస్ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు.

అలాగే పశుపోషణ వ్యయాలు తగ్గడం, పాల ఉత్పత్తి పెరగడం, పశువుల ఆరోగ్యం మెరుగుపడడం, నేల సారవంతత పెరగడం, జీవవైవిధ్యం అభివృద్ధి చెందడం వంటి ప్రయోజనాలు రైతులకు కలుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# కూటమి చారిత్రాత్మక విజయనికి రెండేళ్లు యనమల మదన్ మోహన్

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 4**

రాష్ట్ర ప్రజలు 2024 జూన్ 4న ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం రెండేళ్లలోనే ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుందని తెదేపా మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ మరియు లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్ తో తెలుగుదేశం పార్టీ రెండేళ్ల సుపరిపాలన సందర్భంగా విజయోత్సవ సంబరాలు జరిపారు .గురువారం ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలిలో తెదేపా నాయకులతో కలిసి బాణసంచా పేల్చి భారీ కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండిపల్లిఅభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థ నాయకత్వంతో రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడం మౌలిక వసతుల కల్పన ఉపాధి అవకాశాల పెంపు సంక్షేమ పథకాలు అమలు వంటి అంశాలలో ప్రభుత్వం విశేష ఫలితాలు సాధించిందన్నారు రాష్ట్ర అభివృద్ధికి



దీర్ఘకాలిక ప్రణాళికలతో ప్రభుత్వం ముందుకు సాగుతుండగా యువత నైపుణ్య అభివృద్ధి ఉద్యోగ అవకాశాల కల్పనలో రాష్ట్ర రవాణా క్రీడా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరులు మండిపల్లి లక్ష్మీప్రసాద్ ప్రత్యేక శ్రద్ధ చూపి రాయచోటి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు అని యనుముల మధున్ మోహన్ తెలియజేశారు: ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫీ నాయక్, క్లస్టర్ కన్వీనర్ శంఖారపు జయరాం, మద్దిరేవుల సింగిల్ విండో అధ్యక్షుడు బత్తిన దేవేంద్ర రెడ్డి, దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు,మండల ఉపాధ్యక్షుడు చెల్లు శ్రీనివాస్ యాదవ్, మండల



కార్యదర్శి అమీర్ భాష, టిడిపి సీనియర్ నాయకులు అంజాద్ భాష, క్లస్టర్ కో కన్వీనర్ బోనాల ధనుంజయ,సర్పంచ్ కేశవయ్య,మాజీ ఎంపీటీసీలు గంగయ్య, గోవిందు వెంకటేశు,బాబుల్ రెడ్డి, బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్,తెలుగు యువత అధ్యక్షుడు ఫకీరయ్య, ధర్మారెడ్డి, ఐటీడీపీ అధ్యక్షుడు రౌతు శివశంకర్,తుమ్మల మల్లీ, డీలర్ అన్వర్ భాష, ముక్తార్ అహ్మద్, చింతకుంటపల్లి బాబు, రామచంద్ర, సహదేవ, రెడ్డి అప్ప రెడ్డి, కిరణ్, యనమల విశ్వనాథ, వేద మూర్తి రెడ్డి,వైయస్ రమణ, కావలి ఆంజనేయులు, పెండ్యం

రామాంజనేయులు, రిజ్వాన్, మసూద్,టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్‌కు మాదిగ సమస్యలపై వినతిపత్రం అందజేత

**అమడగూరు, జనసముద్రం న్యూస్ జూన్ 4 :**

శ్రీ సత్యసాయి జిల్లా అమడగూరు మండలంలోని దళితుల సమస్యల పరిష్కారం కోరుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్) నాయకులు రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్‌కు వినతిపత్రం సమర్పించారు. జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ఎస్సీ కమిషన్ చైర్మన్ పర్యటన సందర్భంగా ఈ వినతిపత్రం అందజేసినట్లు ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు పలక ఆంజనేయులు, మండల అధ్యక్షులు యనమల గంగలప్ప తెలిపారు.

**ప్రధాన డిమాండ్లు మరియు సమస్యలు:**

**మౌలిక సదుపాయాలు:** మండలంలోని 10 గ్రామ పంచాయతీల పరిధిలోని ఎస్సీ కాలనీల్లో త్రాగునీరు, వీధిలైట్లు, సిసి రోడ్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు.

**అసైన్డ్ భూముల వివాదం:** గతంలో దళితులకు మంజూరైనఅసైన్డ్‌భూములనుసాగుచేసుకుంటుండగా , అగ్రవర్ణాల వారు అడ్డుకుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ముఖ్యంగా మహమ్మదాబాద్ గ్రామంలోని సర్వే నెంబర్ 600లో ఉన్న 7 ఎకరాల 37 సెంట్ల భూమిని 54ఏళ్లుగా దళితులు సాగు



చేసుకుంటున్నారని, అందులో స్మశానవాటిక కూడా ఉందని తెలిపారు. అయితే, పొగాకు ముస్తఫా అనే వ్యక్తి అక్రమంగా పాస్ పుస్తకాలు సృష్టించుకుని, కోర్టు నుంచి ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకున్నారని ఆరోపించారు. స్థానిక ఎస్సై గోపాలకృష్ణ సమక్షంలో దళితులను కులం పేరుతో దూషించడమే కాకుండా, ఎస్సీ, ఎస్టీ కేసులను ఉపసంహరించుకోవాలని బెదిరించారని వాపోయారు. జేసీబీలతో దళితులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని బాధితులు కొమ్ము నంద, కొమ్ము లక్ష్మీనారాయణ, మల్లికార్జున, లక్ష్మీదేవి, ఈశ్వరమ్మ, అశోక్ తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు.

**మిస్సింగ్ కేసులో నిర్లక్ష్యం:** అమడగూరు మండలం




దూదరగుట్టపల్లికి చెందిన మరిమేకల ఈశ్వరప్ప మిస్సింగ్ కేసులో పోలీసుల తీరుపై ఎంఆర్పీఎస్ నాయకులు అసహనం వ్యక్తం చేశారు. దీనిపై స్థానిక ఎస్సై, సీఐలకు, అలాగే ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేసినా, నల్లమడ సీఐ శ్రీనివాసులు ఎటువంటి విచారణ చేపట్టకుండానే కేసు పరిష్కారమైందంటూ మెసేజ్‌లు పంపారని ఆరోపించారు.

ఈ సమస్యలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని, దళితులకు తక్షణమే న్యాయం చేయాలని ఎస్సీ కమిషన్ చైర్మన్‌ను నాయకులు కోరారు. ప్రభుత్వం స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# సత్తాల గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'గ్రామ దర్శిని 2.0'.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 4 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు, ద్వారకా తిరుమల మండలం సత్తాల గ్రామంలో 'గ్రామ దర్శిని 2.0' కార్యక్రమాన్ని గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు.

ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకోవడం, గ్రామాభివృద్ధికిఅవసరమైనప్రణాళికలురూపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది.గడచిన రెండేళ్ల కూటమి పాలనలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని నాయకులు కొనియాడారు. సత్తాల గ్రామంలో ఇదివరకే జరిగిన అభివృద్ధి పనులను సమీక్షించడంతో పాటు, భవిష్యత్తులో చేపట్టాల్సిన మౌలిక వసతుల కల్పన, గ్రామాభివృద్ధి పనులపై గ్రామస్తుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. కార్యక్రమం సందర్భంగా పలువురు గ్రామస్తులు తమ సమస్యలను వివరిస్తూ అందించిన అర్జీలను అధికారులు, నాయకులు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ మాట్లాడుతూ,




కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ ఏపూరి దాలయ్య, జడ్పీటీసీ శ్యామ్యులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, గోపాలపురం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పాతూరి సహృదయ ,సమన్వయ కమిటీ సభ్యులు కంపసాటి రామకృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు ఇందేటి అబ్రహం, మాజీ ఉపసర్పంచ్ బాదిన సత్యనారాయణ, నాయకులు కొత్తపల్లి వెంకటేశ్వరరావు, గ్రామ సచివాలయం సిబ్బంది, ఇతర కూటమి నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జనగణన దేశాభివృద్ధికి పునాది: కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్



**ఎల్కతుర్తి, జూన్ 4,(జనసముద్రం)**

జనగణన దేశ అభివృద్ధికి పునాది వంటిదని, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వాలు ప్రణాళికలు రూపొందించేందుకు ఇది అత్యంత కీలకమని హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయ్ అన్నారు.గురువారం హనుమకొండలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన జనగణన కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేటర్లకు కలెక్టర్ తన కుటుంబ వివరాలను నమోదు చేయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జనగణన ద్వారా సేకరించే సమాచారం ఆధారంగానే విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల రూపకల్పన జరుగుతుందని తెలిపారు.ప్రజలు ఎటువంటి సందేహాలకు తావివ్వకుండా ఎన్యూమరేటర్లకు పూర్తి, ఖచ్చితమైన సమాచారం అందించాలని కోరారు.ప్రతి కుటుంబం ఈ జాతీయ కార్యక్రమంలో బాధ్యతగా భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ పిలుపునిచ్చారు.







Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram